# సాధారణ సర్వ సభ్య సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను ది.29-08-2006 మంగవారము ఉదయం: 10.30 గంటలకు విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము,
విజయవాడ, తేది: 21-08-2006.

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎజెండా

1/200- ది.31-07-2006 సోమవారము ఉదయం గం.10.30ని॥లకు జరిగిన సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములను ధృవపర్చుట గురించి.

2/201-విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ చట్టములోని 122వ సెక్షన్ ననుసరించి వార్డు మెంబర్లచే వేయబడిన ప్రశ్నలు

3/202- 1వ డివిజన్‌లో కార్మెల్ నగర్‌గా పిలువబడుచున్న ప్రాంతము చుట్టు ప్రక్కల వీధులకు ఇప్పటి వరకు ఏ పేరు లేనందు వలన అడ్రస్సుకు ఇబ్బందిగా ఉన్నందున ఆ ప్రాంతమునకు ''శ్రీ షిర్డి సాయి నగర్''గా నామకరణము చేయవలసినదిగా శ్రీ వెంకట సత్యనారాయణ, 1వ వార్డు మెంబర్ గారి లేఖ ద్వారా ''క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ''లో ప్రతిపాదించగా నెం.17, ది.20-4-2006 తేదీ గల తీర్మానము ద్వారా సదరు ప్రతిపాదనను ఆమోదించి నందు వలన మరియు ఆఫీసు వారి రిమార్కుల ప్రకారము సదరు ప్రాంతమునకు అధికారికముగా ఎటువంటి పేరు లేదు.

సదరు క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ తీర్మానము ప్రకారము మరియు ఆఫీసు వారి రిమార్కుల ప్రకారము 1వ డివిజన్ కార్మెల్ నగర్ చుట్టు ప్రక్కల వీధుల ప్రాంతమునకు ''శ్రీ షిర్డీ సాయి నగర్''గా నామకరణము చేయు విషయముపై నిర్ణయము కొరకు కార్పొరేషన్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి7-15101/2006).

4/203- గౌరవ కార్పొరేటర్‌లు (15వ, 28వ, 30వ, 53వ మరియు ఇతర వార్డుల) వారి వారి డివిజన్‌లలో గల వీధులకు/రోడ్డులకు పేర్లు పెట్టుటకు ప్రతిపాదనలను కౌన్సిల్ ''ట్రాఫిక్ మరియు స్పోర్ట్సు స్పెషల్ కమిటీ'' వారి ముందుంచగా కమిటీ పరిశీలించి ప్రతిపాదనలు ఆమోదించుచూ తదుపరి చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించియున్నారు.

అయితే సదరు ప్రతిపాదనలలో పేర్లు పెట్టే వారి పూర్తి వివరములు గాని వారు ఆ ప్రాంతములలో చేసిన సేవలు, త్యాగములు మొదలగు వివరములను తెలిపియుండలేదు.

మరియు నగరాభివృద్ధి విషయములో ప్రైవేటు భాగస్వామ్యం అనే విషయము ఖరారు అయినందువలన, భాగస్వామ్యం మరియు భాగస్వామ్యమునకు అనువైన అంశములను మరియు కేటగిరీలను ప్రకటించడమైనది. కాలనీలలోని రోడ్ల నామకరణ విషయములో కూడా ఎవరైతే రోడ్డు వేయుటకు పూర్తి ఖర్చు భరించుదుతో ఆ రోడ్డుకు వారి పేరు పెట్టుటకు నిర్ణయించడమైనది.

పై దృష్ట్యా నగరములోని వీధులకు పేరు పెట్టు విషయములో పై మార్గదర్శకము (గైడ్ లైన్)ను ఖరారుచేసి భవిష్యత్తులో అనుసరించుటకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.
(ఆర్.సి.జి7-44095/2006).

5/204- సుప్రీమ్ కోర్టు ఆదేశానుసారము విజయవాడ నగరపాలక సంస్థ, నగరములో ఉత్పత్తి అయ్యే చెత్తను జాగ్రత్తగా మూత వేసిన డంపర్ బిన్‌ల ద్వారా డంపింగ్ యార్డులకు తరలించవలసియున్నది. ప్రస్తుతం నగరములో రోజుకి 550 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తి అగుచున్నది. ఈ చెత్తను డంపింగ్ ప్రదేశములకు తరలించవలసియున్నది. ప్రస్తుతం 15 నెంబర్ల డంపర్ ప్లేసర్‌ల ద్వారా 300 నెంబరుల డంపరు బిన్నుల ద్వారా నగరములో కొద్ది

ప్రదేశములోని చెత్తను తరలించుట జరుగుచున్నది. మిగిలినది ఓపెన్ టిప్పర్ల ద్వారా తరలించుట జరుగుచున్నది. ఓపెన్ టిప్పర్ల స్థానే, నగరంలోని పూర్తి చెత్తను మూతవేసిన డంపర్ బిన్నుల ద్వారా తరలించుట కు యింకనూ అవసరమైన **240** డంపర్ బిన్నులు కొనుటకు చర్యలు తీసుకొనబడుచున్నవి. ఈ బిన్నులను డంపింగ్ యార్డుకు తరలించుటకు నగరపాలక సంస్థకు యింకనూ **11** నెంబర్ల డంపర్ ప్లేసర్ వాహనములు అవసరమైయున్నవి. ఈ వాహనములు **10** కి.మీ. వరకు, **10-20** కి.మీ.; **20-30** కి.మీ.; **30-40**కి.మీ.; **40-50** కి.మీ. స్లాబులలో రోజుకు **120** ట్రిప్పులలో డంపర్ బిన్నులు తరలించవలసి ఉన్నది. వివిధ డివిజన్ల లోని చెత్తను **11** డంపర్ ప్లేసర్ల ద్వారా, రోజుకు **120** ట్రిప్పులు వేయుటకుగాను దూరం ప్రాతిపదికన, ట్రిప్పు ప్రాతిపదికన **3** సంవత్సరముల కాలమునకు అగు వ్యయమును అంచనాలను రూ.**6,10,50,000/-**ల కు తయారు చేయటమైనది.

కావున వెహికిల్ డిపో ద్వారా **11** నెంబర్ల డంపర్ ప్లేసర్లను అద్దె ప్రాతిపదికన తీసుకొనుటకు టెండర్లు పిలుచుటకు, మరియు అందుకు అగు అంచనా వ్యయము రూ.**6,10,50,000/-** (అక్షరాల ఆరు కోట్ల పది లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే) లకు పరిపాలనా ఆమోదము కొరకు ప్రభుత్వానికి సమర్పించుట కు, కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ప్రతిపాదించడమైనది. (ఆర్.సి.వి**1-27410/06**).
(కార్పొరేషన్ వారి తీర్మానము నెం.**195**, తేది: **31-7-2006** నందు వాయిదా వేయడమైనది).

6/205- విజయవాడ నగరపాలక సంస్థలోని వివిధ శానిటరీ డివిజనులలో ప్రతి రోజు సేకరించిన సుమారు 550 మెట్రిక్ టన్నుల చెత్తను డంపింగ్ ప్రదేశమునకు చేర వేయవలసి యున్నది. ఈ మొత్తంలో సుమారు 200 మెట్రిక్ టన్నుల చెత్తను శ్రీరాం ఎనర్జీ సిస్టంకు తరలించుచూ, మిగిలిన సుమారు 350 మెట్రిక్ టన్నుల చెత్తను డంపింగ్ యార్డుకు తరలించుట జరుగుచున్నది. ప్రస్తుతం డిస్నీల్యాండ్ దగ్గర డంపింగ్ యార్డు పూర్తిగా నిండియుండుట వలన నూతనముగా కేతనకొండ వద్ద గల జమీనవీ పోతవరం గ్రామంలో డంపింగ్ యార్డుగా గుర్తించి మరియు అభివృద్ధి చేయవలసి యున్నది. నూతన డంపింగ్ యార్డు నగర పరిధికి సుమారుగా 29 కి.మీ.దూరంలో వుండుట వలన వివిధ వార్డులలో సేకరించిన చెత్తను డైరెక్టుగా నూతన డంపింగ్ యార్డుకు టిప్పర్లు, డంపర్ ప్లేసరులు ద్వారా తరలించుట ఆర్థికంగా లాభదాయకం కాదు. ఇందు మూలముగా హెచ్.బి.కాలనీ వద్ద నూతనముగా ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌ను ప్రతిపాదించుట జరిగినది. నగరములో సేకరించిన చెత్తను ట్రాన్స్‌ఫర్ స్టేషనుకు తీసుకు వచ్చి, అక్కడి నుండి పెద్ద టిప్పర్లలో (18 ఘ.మీ. మరియు 20 మెట్రిక్ టన్నుల సామర్థ్యం లేదా అంతకంటే ఎక్కువ సామర్థ్యం గల) నూతన డంపింగ్ యార్డుకు తరలించుటకు ప్రతిపాదించడమైనది.

నగరపాలక సంస్థలో ట్రాన్స్‌ఫర్ స్టేషను నుండి చెత్తను నూతన డంపింగ్ యార్డుకు చేర వేయుటకు పెద్ద టిప్పర్లు లేనందువలన, పైన తెలిపిన 350 మెట్రిక్ టన్నుల చెత్తను, కనీసము ట్రిప్పుకు 10 మెట్రిక్ టన్నుల చొప్పున చేరవేయుటకు పైన తెలిపిన 20 టన్నుల కెపాసిటి మరియు 18 ఘ.మీ. సామర్థ్యం గల పెద్ద టిప్పర్లు ఒక్కొక్కటి రోజుకు 5 ట్రిప్పులు చొప్పున మొత్తం 35 ట్రిప్పులకు గాను, 7 వాహనములు అవసరమయి వున్నందునను, ఈ వాహనములను అద్దె ప్రాతిపదికన తీసుకొనుటకు ప్రతిపాదించడమైనది. ఈ వాహనములకు అద్దె చార్జీలను వాహనము కనీసము 10 మెట్రిక్ టన్నుల చెత్తను ప్రతి ట్రిప్పులో తిరిగిన దూరము ప్రాతిపదికన అంచనాలు తయారు చేయబడినవి. ఈ అంచనాలును 7 పెద్ద ట్రిప్పర్లు 20 మెట్రిక్ టన్నులు మరియు 18 ఘ.మీ. సామర్థ్యముతో ప్రతి ట్రిప్పు నందు కనీసము 10 మె.ట చెత్తను చేరవేయు ప్రాతిపదికన రోజుకు 35 ట్రిప్పుల చొప్పున 3 సంవత్సరముల కాలమునకు 38,325 ట్రిప్పులకు అగు వ్యయము రూ.5,70,00,000/- గా అంచనాలు తయారు చేయడమైనది. ఈ అంచనా వ్యయము వాహన ఇంధనము, డ్రైవర్లు, క్లీనర్ల వేతనము మరియు ఇతర వ్యయములను ట్రిప్పరు ఆపరేటర్లు భరించే ప్రాతిపథికన తయారు చేయడమైనది.

కావున వెహికల్ డిపో ద్వారా 7 పెద్ద ట్రిప్పర్లను 3 సంవత్సరములకుగాను, 38,325 ట్రిప్పులు వేయుటకుగాను అద్దె ప్రాతిపథికన తీసుకొనుటకు గాను టెండర్లు పిలుచుటకు మరియు అంచనా వ్యయము రూ.5,70,00,000/- (అక్షరాల అయిదు కోట్ల డెబ్బై లక్షల రూపాయలు మాత్రమే) లకు పరిపాలనా అనుమతి కొరకు, ప్రభుత్వమునకు సమర్పించుటకు అనుమతి కోరుచూ, కౌన్సిలు వారికి ప్రతిపాదించడమైనది. (Rc.V1-38203 /06) (కార్పొరేషన్ వారి తీర్మానము నెం.196, తేది: 31-7-2006 నందు వాయిదా వేయడమైనది).

7/206- శ్రీమతి పెన్మెత్స దుర్గా భవాని, 53వ డివిజన్ కార్పొరేటర్ గారు కె.ఎల్.రావు కాలనీ, విజయదుర్గా నగర్, బుడమేరు, ఏలూరు కాలువ ప్రక్కన నివశించు ప్రజలు తరచుగా దోమలబారినపడి వ్యాధులకు గురిఅవు తున్నారు. అందువలన వారికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రము ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించినారు.

అందుపై కౌన్సిల్ వారు తీర్మానము నెం.294, ది.27-10-2005లో ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించటమైనది. దానిపై అధికారులు పరిశీలించి, ఈ దిగువ రిపోర్టు యిచ్చియున్నారు.

53వ డివిజన్‌లో ఒక ఆర్.సి.హెచ్. సెంటర్, ఒక ఆయుర్వేదిక్ సెంటర్, యు.హెచ్.సి. భీమనవారిపేట మరియు కొత్త పేటలో మెటర్నిటీ హాస్పిటల్ కలవనియు, కావున మరియొకటి అదనముగా నెలకొల్పవలసిన అవసరము లేదని తెలియజేయుచూ కౌన్సిల్ వారి ముందు ఉంచటమైనది. (ఆర్.సి.ఎఫ్.1-45772/2006).

8/207- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని ప్రియదర్శినీ కాలనీలో నగరపాలక సంస్థచే కేటాయించిన ప్లాటుదారులకు కేటాయించిన ప్లాటుదారులకు రిజిస్ట్రేషన్లు లేక చాలా ఇబ్బంది పడుచున్నారనియూ కావున వెంటనే రిజిస్ట్రేషన్‌లకు అవకాశము కల్పించవలసినదిగా 28వ డివిజన్ కార్పొరేటర్ శ్రీ పత్తి నాగేశ్వర రావు గారు ప్రతిపాదించిన తమ ప్రతిపాదనలో కౌన్సిల్ వారు సి.ఆర్.నెం.328/28-10-05 నందు సదరు ప్రతిపాదనను ఆమోదించుచూ తీర్మానించడమైనది. ఈ విషయమై టి.పి.ఎస్. గారు తమ రిమార్కులలో ప్రియదర్శినీ కాలనీలోని ప్లాట్లను నగరపాలక సంస్థచే కేటాయించబడలేదనియు సదరు ప్లాట్లు రెవిన్యూ డిపార్టుమెంటు వారికి చెందినవి. కావున ఎమ్.ఆర్.ఓ. (అర్బన్) గారిచే పట్టాలు యివ్వబడినవనియూ తెలియపరచుచూ వున్న ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి1-12960/06).

9/208- శ్రీ యస్.పి.గ్రిటన్, 18వ డివిజన్ కార్పొరేటర్ గారు ది.19-11-05 తేదితో గల ప్రతిపాదనలో ప్రజల ఆరోగ్యాన్ని సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని, స్వచ్ఛంధ సేవా సంఘాల సహకారముతో పబ్లిక్ హెల్త్ సెంటర్స్ నగరములో పలు కేంద్రాలలో నడుపబడుతూ ప్రజలకు మరింత చేరువ అయ్యేటట్లుగా పబ్లిక్ హెల్త్ సెంటర్స్ ప్రమాణాలు పెంచాలని కోరుచున్నారు.

అందుపై కౌన్సిల్ వారు తీర్మానము నెం.532, ది.23-11-05లో ప్రతిపాదనను ఆమోదించడ మైనది. దానిపై అధికారులు పరిశీలించి, హెల్త్ సెంటర్లలో ప్రమాణాలు పెంచుటకు అధికారులు నిర్ణయించుకున్నారని తెలియజేయుచూ కౌన్సిల్ వారి ముందు ఉంచటమైనది. (ఆర్.సి.ఎఫ్.45777/2006).

10/209- కాళేశ్వరరావు మార్కెట్ వద్ద గల సులభా కాంప్లెక్స్ వలన విపరీతమైన దుర్వాసన వెలువడుచున్నదనియు, వ్యాపారస్థులు మరియు కొనుగోలు చేయుటకు వచ్చే ప్రజలు అనేక విజ్ఞప్తులు ఇచ్చినారనియు, సదరు సులభా కాంప్లెక్స్ వలన అంటువ్యాధులు ప్రభలటానికి అవకాశము ఉన్నందున అచ్చట ఉన్న సులభా కాంప్లెక్స్‌ను తొలగించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయవలసినదిగా శ్రీమతి మల్లికా బేగం, 40వ డివిజన్ కార్పొరేటర్ గారు తమ ప్రతిపాదనలో కోరియున్నారు.

కౌన్సిల్ వారు తమ తీర్మానము నెం.534, ది.24-11-2005లో ఈ విషయమై ఆఫీసు వారి రిమార్కులు కోరుచూ తీర్మానించినారు.

ఈ విషయమై అసిస్టెంట్ ఇంజనీరు-4 గారు తమ రిమార్కులలో సదరు సులభా కాంప్లెక్స్ కాళేశ్వర రావు కూరల మార్కెట్టు ప్రక్కన కలదనియు, సదరు ప్రాంతము ప్రముఖ వ్యాపార కూడలి నందు

ఉండుట వలన అక్కడకు వచ్చు ప్రజలకు సులభా కాంప్లెక్స్ వలన చాలా ఉపయోగము కలదనియూ, ఆ ప్రాంతము నందు ప్రత్యామ్నాయ టాయ్‌లెట్స్ ఏర్పాటు చేయుటకుగాను ఎటువంటి ఖాళీ స్థలము లేదని తెలియపరచినందున ఈ విషయము సమాచార నిమిత్తము కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (**ఆర్.సి.ఇ6-61505/2005**).

**11/210-** శ్రీమతి కొప్పురపు శ్రీదేవి, **59**వ డివిజన్ కార్పొరేటర్ గారు ది.**16-12-2005**న గల ప్రతిపాదనలో కండ్రిక ప్రాంతములో ఎక్కువగా పేద, మధ్య తరగతి ప్రజానీకం నివశించుచున్నారనియు వారికి ప్రభుత్వ హాస్పిటల్ సౌకర్యం లేనందున కండ్రిక ప్రాంతములో ప్రాథమిక ఆరోగ్య కేంద్రము ఏర్పాటు చేయవలసినదిగా కోరియున్నారు.

అందు కౌన్సిల్ వారి తీర్మానము నెం.**643**, ది.**29-12-05**లో ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించటమైనది. దానిపై అధికారులు అక్కడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రము ఏర్పాటు చేయుట ప్రస్తుతం కుదరదనియు, అక్కడ దగ్గరలో రాజీవ్ నగర్‌లోను మరియు కండ్రికలో ఆర్.సి.హెచ్. సెంటర్ కలదని తెల్పియున్నారు. కావున కండ్రిక నందు ప్రాథమిక వైద్యశాల ఏర్పాటు చేయుటకు కుదరదని తెలియజేయుచూ కౌన్సిల్ వారి ముందు ఉంచటమైనది. (**ఆర్.సి.ఎఫ్.1-45775/06**).

**12/211-** నగరములో వస్త్రలత సమీపములోని ముస్లింల స్మశాన వాటిక ప్రహరీ గోడ ఎత్తు లేనందువలన బయట నుండి చెత్త వేయుట వలన అపరిశుభ్రముగా ఉంటుందనియు సదరు ప్రహరీ గోడ ఎత్తు పెంచవలసినదిగా శ్రీ షేక్ నాసర్‌వలి, ఎం.ఎల్.ఏ., గారు తమ ప్రతిపాదనలో కోరియున్నారు.

కౌన్సిల్ వారు తమ తీర్మానము నెం.**669**, ది.**29-12-2005**లో ఈ విషయమై ఆఫీసు వారి రిమార్కులు కోరుచూ తీర్మానించినారు.

సదరు కాళేశ్వర రావు మార్కెట్ వద్ద గల ముస్లింల స్మశాన వాటిక ప్రహరీ గోడ చాలా పాత కట్టడమనియు మరియు చాలా వరకు దెబ్బ తినివున్నది, దానిని పునః నిర్మించుటకుగాను షుమారు రూ.**6.20** లక్షలు ఖర్చగును. ఈ విషయము సమాచార నిమిత్తము కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (**ఆర్.సి.ఇ6-14224/2006**).

**13/212-** శ్రీ దోనేపూడి శంకర్, **49**వ డివిజన్ కార్పొరేటర్ గారు ది.**22-1-06**న గల ప్రతిపాదనలో నగరపాలక సంస్థ డిస్పెన్సరీలో కనీస సౌకర్యములను మెరుగుపరుస్తూ అత్యవసర మందులైన ''యాంటీ రాబిస్ వ్యాక్సిన్'' కూడ అందుబాటులో ఉండే విధముగా తగు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించియున్నారు. దానిపై కౌన్సిల్ తీర్మానము నెం.**810**, ది.**30-1-2006**లో ప్రతిపాదన ఆమోదించియున్నారు. దానిపై అధికారులు కొత్తపేట హాస్పిటల్ నందు నిల్వ ఉంచటం జరిగినది. వాటిని కడు బీద వారికి కార్పొరేటర్లు చెప్పిన వారికి మరియు గవర్నమెంటు హాస్పిటల్‌లో మందు అందుబాటులో లేనప్పుడు కొత్తపేట హాస్పిటల్ నందు తక్కువ మోతాదులో ''యాంటీ రాబిస్ వ్యాక్సిన్'' నిల్వ ఉంచటం జరిగినదని తెలియజేయుచూ కౌన్సిల్ వారి ముందు ఉంచటమైనది. (**ఆర్.సి.ఎఫ్.1-46468/2006**).

**14/213-** శ్రీ దోనేపూడి కాశీనాథ్, **23**వ డివిజన్ కార్పొరేటర్ నగరపాలక సంస్థ ఆధ్వర్యములో నిర్వహించుచున్న ప్రసూతి వైద్య శాలలను, ఆయుర్వేద మరియు యునాని వైద్య శాలలు సక్రమముగా నిర్వహణకు తగు చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది. దానికి కౌన్సిల్ వారు తీర్మానము నెం.**867**, ది.**02-03-2006**న ప్రతిపాదనను ఆమోదించటమైనది. నగరపాలక సంస్థ ఆధ్వర్యములో నడుపబడుచున్న హాస్పిటల్ సక్రమముగా నిర్వహించుచున్నవని హోమియో వైద్య శాలలు లేవని తెలియజేయుటమైనది. (**ఆర్.సి.ఎఫ్.1-46465/2006**).

<u>శ్రీ యస్.పి.గ్రిటన్, **18**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-</u>

**15/214-** **18**వ డివిజన్‌లోని రెల్లివీధి నెహ్రూ నగర్ (ఉడ్‌పేట)లో ఈ నాటికి, మంచినీటి మెయిన్ పైప్ లేనందున ఆ వీధిలోని ప్రజలు చాలా ఇబ్బందులు పడుచున్నారు.

ఈ రెల్లి వీధిలో డోర్ నెం.**36-7-6/6** నుండి **36-37-4/2** వరకు **4** అంగుళాల పైప్ లైన్ వేసి ఆ వీధి ప్రజలకు త్రాగునీటి సౌకర్యం కల్పించవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

16/215- 18వ డివిజన్‌లోని రెల్లివీధి నెహ్రూ నగర్ (ఉడ్‌పేట) చాట్రగడ్డ సుబ్బారావు వీధిలో ఈ నాటికి, మంచినీటి పైప్ లైన్ లేనందున ఆ వీధి ప్రజల సౌకర్యార్థం డోర్‌నెం.36-7-6/3 నుండి విశ్వనాథపల్లి ఏసుపాదం డోర్‌నెం.36-7-2 వరకు మంచినీటి పైప్ లైన్ ఏర్పాటుచేసి ఆ వీధి ప్రజల మంచినీటి సమస్యను తీర్చవలసినదిగా కోరుచూ వెంటనే పని ప్రారంభించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

17/216- 18వ డివిజన్‌లోని పిన్నమనేని వారి రోడ్డులో మధు గార్డెన్స్ నుండి శిఖామణి సెంటర్ వరకు ఉన్న రోడ్డు మార్జిన్‌లు, రోడ్డులు పాడైపోయి మురుగునీరు చేరి ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుచున్నది. ఆ వర్షపు నీరు నిలచిన గోతులలో రబ్బిష్‌పోసి రోడ్డును శుభ్రపరచి ప్రజలకు ట్రాఫిక్ సమస్యలు లేకుండా చూడవలసినదిగా కోరుచూ పనులను వెంటనే ప్రారంభించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

18/217- 18వ డివిజన్‌లోని నెహ్రూ నగర్ (ఉడ్‌పేట) మేదర ప్రసాద రావు వీధిలో ఈ నాటికి మంచినీటి పైప్ లైన్ లేనందున ప్రజలు త్రాగునీటి కోసం ఇబ్బంది పడుచున్నారు. మేదర ప్రసాదరావు గారి వీధిలో డోర్ నెం.36-8-45/18 నుండి 36-8-48 వరకు మంచినీటి పైపు లైన్ మంజూరుచేసి తక్షణమే పనులు ప్రారంభించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-</u>

19/218- చాలా కాలంగా పలు ఆరోపణలు ఎదుర్కొంటున్న కౌన్సిల్ ప్రతిష్ఠకు భంగం కలిగే రీతిలో ప్రవర్తిస్తూ ఉన్న యు.సి.డి. ప్రాజెక్ట్ ఆఫీసర్ (పి.ఓ)ను రీకాల్ చేయాలని కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

20/219- ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న శీతల పానీయాలైన పెప్సీ, కోకో-కోలాలను ఢిల్లీ, రాజస్థాన్ రాష్ట్రాల పాఠశాలల్లో నిషేధించారు. శీతల పానీయాల్లో పురుగు మందుల అవశేషాలున్నట్లు సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ (సి.యస్.ఇ)పరీక్షల్లో వెల్లడైంది. బహుళ జాతి కంపెనీలు ఈ విషయాలను మన రాష్ట్రంలో కూడా నిషేధించాలని, అలాగే విజయవాడలో నగరపాలక సంస్థ మరియు నగరపాలక సంస్థేతర పాఠశాలల్లోను నిషేధించాలని కౌన్సిల్ వారిని కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-</u>

21/220- 14వ డివిజన్‌లోని సాయి పబ్లిక్ స్కూలు నుండి మున్సిపల్ లిమిట్స్ వరకు కౌన్సిల్ ఆమోదం తరువాత 'ఉడా' వారి రివైజ్డ్ మాస్టర్ ప్లానులో పొందుపరచిన కారణముగా పైన పేర్కొన్న ప్రాంతం అంతా నివాస సముదాయములతో నిండి ఉన్నది. కావున ఇప్పుడు వున్న నివాస గృహములకు ప్లాన్లను మంజూరు చేయవలసినదిగా పైన పేర్కొన్న ప్రాంతంలో మధ్య, దిగువ తరగతి వారు అగుటచేతనూ అంతా నివాస సముదాయము ఉండుట చేతను వారికి బెటర్‌మెంట్ ఛార్జీలు లేకుండా బిల్డింగ్ ప్లింత్ ఏరియాను మాత్రం పరిగణలోనికి తీసుకొని ప్లాన్లు మంజూరు చేసినట్లయితే అక్కడి ప్రజలకు ప్లాన్లు మంజూరు అయ్యేటట్లు ఉంటుంది. కార్పొరేషన్ వారికి అదనపు ఆదాయం సమకూరుతుంది. కావున ప్రతిపాదనను ఆమోదించ వలసినదిగా కోరుచున్నాను.

<u>శ్రీ పి.గౌతమ్ రెడ్డి, 44వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-</u>

22/221- మన నగరపాలక సంస్థలో పనిచేయుచున్న ఫుల్ టైం మరియు పార్ట్ టైం కంటింజెంట్ వర్కర్లకు జీతాలు పెంచుచూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించడమైనది.

<u>శ్రీమతి కాజా సరోజ, 19వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-</u>

23/222- 19వ డివిజన్ కస్తూరిబాయి పేట ఆర్.సి.యం. చర్చి రోడ్డులో వాటర్ మెయిన్ లైన్ వేసి 25 సంవత్సరములు అవుతుంది. వాటర్ హౌస్ కనెక్షన్లు పెరిగి వాటర్ సరిపోవడం లేదు. వాటర్ సమస్య తీవ్రంగా ఉన్నది. కావున వెంటనే వాటర్ కొరకు పెద్ద మెయిన్ లైను ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**24/223-** **19**వ డివిజన్ సూర్యారావు పేట సూర్యనారాయణ వీధి డాక్టర్ పార్థసారధి గారి హాస్పిటల్ వద్ద నుండి ఏలూరు రోడ్డు వరకు ఉన్న భూగర్భ డ్రైనేజి పైపు లైన్లు గత **30** సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసినారు. ప్రస్తుతం జనాభా పెరిగి డ్రైనేజి విపరీతంగా పొంగుచున్నది. పైపు లైన్లు చిన్నవి అయి తరచూ రిపేర్లు ఏర్పడుచున్నవి. కావున వెంటనే పెద్ద సైజు పైపు లైన్లు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

<u>శ్రీమతి పిల్లి లక్ష్మి తులసి, **45**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-</u>

**25/224-** రాష్ట్రంలో శాసన సభ్యులకు, జర్నలిస్టులకు ప్రభుత్వ ఉద్యోగులకు మరియు గతంలో విజయవాడ నగరపాలక సంస్థలోని ఉద్యోగులకు ప్రభుత్వ ధరకు ఇండ్ల స్థలాలు ఇచ్చిన మాదిరిగానే నగరపాలక సంస్థలోని ఇండ్ల స్థలాలులేని ప్రజా ప్రతినిధులకు (కార్పొరేటర్లకు) మరియు కార్పోరేషన్ ఉద్యోగులకు ప్రభుత్వ ధరకు ఇండ్ల స్థలములు మంజూరు చేయవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుచూ ప్రతిపాదించడమైనది.

**26/225-** నగర వెలుపల నివాస గృహాల మధ్యలో గుండా వెళ్లు రైల్వే ట్రాక్‌కు రెండు ప్రక్కల గల రైల్వే స్థలంలో పిచ్చిచెట్లు మొలిచి గోతులు ఉండి మురుగునీరు, వర్షపు నీరు నిలిచి అపరిశుభ్రంగా ఉండి దోమలు అభివృద్ధిచెంది, నగర ప్రజలకు పలు వ్యాధులు వస్తున్నాయి. కావున నగరంలోకి నివాస గృహాల మధ్య గుండా ఉన్న రైల్వే ట్రాక్ రెండు ప్రక్కల అపరిశుభ్రంగా ఉన్న రైల్వే స్థలాలలో గుబురుగా పెరిగిన పిచ్చి మొక్కలు కొట్టించి గుంటలుగా ఉన్న రైల్వే స్థలంలో మెరక తోలించి పచ్చదనం, పరిశుభ్రంగా ఉంచి విజయవాడ నగర ప్రజల ఆరోగ్యాన్ని సంరక్షించుటకు రైల్వే అధికార్లను కోరవలసినదిగా కౌన్సిల్ వార్ని కోరుచూ ప్రతిపాదించడమైనది.

**27/226-** **45**వ డివిజన్ మధురానగర్‌లోని గద్దె వెంకట్రామయ్య పార్కు రోడ్డులో సైడ్ డ్రెయిన్స్ నిర్మించవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుచూ ప్రతిపాదించడమైనది.

**28/227-** **45**వ డివిజన్ మధురానగర్‌లోని రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటి వాటికి ట్రీగార్డ్స్‌ను ఏర్పాటు చేయవలసిందిగా కౌన్సిల్ వారిని కోరుచూ ప్రతిపాదించడమైనది.

**29/228-** **45**వ డివిజన్ మధురానగర్‌లోని పలు వీధులలో ఇప్పటి వరకు సైడ్ డ్రెయిన్స్ లేవు. ఖాళీ ఇండ్ల స్థలాలలో గుబురుగా పెరిగిన పిచ్చి చెట్లు కొట్టించక మరియు కె.ఎల్. రావు రైల్వే స్టేషన్ ఎదురు ట్రాక్ ప్రక్క గల రైల్వే స్థలములో గుబురుగా పెరుగుతున్న పిచ్చి చెట్లు, గోతులలో ఏర్పడిన మురుగునీరు వలన డివిజన్‌లో అధిక ప్రాంతం స్లమ్ ఏరియా ఉండుట వలన దోమలు విపరీతంగా ఉత్పత్తి అయి డివిజన్‌లోని ప్రజలకు రాత్రిళ్లు నిద్రలేక మలేరియా, టైఫాయిడ్, బోదకాలు, చికున్ గున్యా మరియు చర్మ వ్యాధులకు గురిఅగుచున్నారు. డివిజన్ పెద్దదవటం వలన, వర్కర్స్ స్ట్రెంగ్త్ తక్కువగా ఉండుట వలన వర్షా కాలం మలేరియా సీజన్ కావటం వలన జనాభా ప్రాతిపదికను తీసుకొని మలేరియా వర్కర్స్ స్ట్రెంగ్త్‌ను పెంచి యాంటీ లార్వల్ ఆపరేషన్‌కు ఉపయోగించు ఎమ్.ఎస్.ఆయిల్, బేటెక్స్ ఎక్కువ మోతాదులో సరఫరాచేసి వారానికి రెండుసార్లు స్ప్రే చేసి ముందు జాగ్రత్తగా మలేరియా మరియు పలు అంటువ్యాధుల నివారణ చర్యలు చేపట్టవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుచూ ప్రతిపాదించడమైనది.

<u>శ్రీమతి మురిపాల సత్యవతి, **58**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-</u>

**30/229-** **58**వ డివిజన్ సుందరయ్య నగర్‌లో కమ్యూనిటీ హాలు లేక స్థానిక ప్రజలు అనేక ఇబ్బందులు పడుచున్నారు. కావున కమ్యూనిటీ హాలు నిర్మించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**31/230-** **58**వ డివిజన్ రాజీవ్ నగర్ కమ్యూనిటీ హాలు నందు రీడింగ్ రూమ్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

<u>శ్రీ సిహెచ్.బాబూరావు, **55**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-</u>

**32/231-** **28-7-2006**వ తేదీన హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి గారి అధ్యక్షతన జరిగిన పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల సమీక్ష సమావేశములలో రాష్ట్ర వ్యాప్తముగా మునిసిపాలిటీలు, మునిసిపల్ కార్పొరేషన్లలో ఆస్థి పన్నులను **2007** ఏప్రియల్ నుండి పెంచాలని తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**33/232–** నగరములో ఇళ్ళకు నీటి మీటర్ల ఏర్పాటు, నాన్–రెవిన్యూ వాటర్, అన్–ఎకౌంటెడ్ వాటర్ పరిశీలన కొరకు పిలిచిన ''ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్'' (E.O.I) కొరకు ఆహ్వానించిన నోటిఫికేషన్ Rc.EE-4-EOI-QWS-10164/2006, తేది: **9–08–2006**ను రద్దుపరుస్తూ ప్రతిపాదించడమైనది.

**34/233–** రాష్ట్రములోని మునిసిపాలిటీలు, మునిసిపల్ కార్పోరేషన్లన్నింటిలోను మంచినీటి కనెక్షన్లు ఉన్న ఇళ్ళన్నింటికీ నీటి మీటర్లు అమర్చాలని **28–7–2006**వ తేదీన హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి గారి అధ్యక్షతన జరిగిన పురపాలక, పట్టణాభివృద్ధి సమీక్ష సమావేశములలో గైకొన్న నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించవలసిందిగా ప్రతిపాదించడమైనది.

**35/234–** నగరపాలక సంస్థకు చెందిన స్థలాల్లో నివాసం ఉంటున్న వారికి పట్టాలు ఇవ్వడానికి అవసరమైన జాబితాను రూపొందించి రెండు నెలల్లోగా నివేదికను కౌన్సిల్ ముందుంచవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**36/235–** స్వర్ణ జయంతి షహరీ రోజ్‌గార్ యోజన (S.J.S.R.Y.) నిధుల వినియోగానికి సంబంధించి పర్యవేక్షణకు, తగు నిర్ణయము గైకొనుటకు అన్ని పార్టీలకు సంబంధించిన కార్పొరేటర్లతో కమిటీని ఏర్పాటు చేయుటకు ప్రతిపాదించడమైనది.

**37/236–** అజిత్‌సింగ్ నగర్ డిస్పో ల్యాండ్ సమీపంలో రైల్వే శాఖకు నగరపాలక సంస్థ కేటాయించిన ఖాళీ స్థలంలో యువతీ యువకుల క్రీడా కార్యక్రమాల నిర్వహణకు వినియోగించుకొనుటకు రైల్వే శాఖ వారిని అనుమతి కోరుటకు ప్రతిపాదించడమైనది.

**38/237–** అజిత్‌సింగ్ నగర్, పాయకాపురం ఏరియాలో ప్రజల అవసరాలను దృష్టిలో వుంచుకొని మరొక జాతీయ బ్యాంకు శాఖను ఏర్పాటు చేయవలసినదిగా లీడ్ బ్యాంకు వారిని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**39/238–** అజిత్‌సింగ్ నగర్, పాయకాపురం ఏరియాల్లోని ప్రజల సౌకర్యార్థం అనువైన ప్రదేశంలో రైతు బజార్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీమతి కోగంటి విమలకుమారి, **13**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :–

**40/239–** పాత కౌన్సిల్ హాలు నందు గల ముఖ్య నాయకుల ఫొటోలు అన్నిటినీ కొత్త కౌన్సిల్ హాలులో ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకొనుట గురించి.

**41/240–** ఫిటింగులపేట, వర్క్‌మెన్ పేటలలో యస్.సి.లు ఎక్కువగా ఉన్న కాలనీలలో మంచినీటి పైపు లైనులు మార్చుటకు చర్యలు తీసుకొనుట గురించి.

**42/241–** కార్పొరేటర్లకు ప్రతి డివిజన్‌లో కార్పోరేటర్ కార్యాలయము ఏర్పాటు చేయుటకు ప్రతిపాదిస్తున్నాను.

శ్రీమతి మురిపాల సత్యవతి, **58**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :–

**43/242–** మురికివాడలలో ఉన్న ప్రజలకు సెప్టిక్ ట్యాంక్స్ క్లీన్ చేయించుటకు అయ్యే ఖర్చు భరించలేక బహిరంగ ప్రదేశాలలో మల మూత్ర విసర్జనలు చేస్తున్నారు. మురికివాడలు, స్లమ్ ప్రాంతాల ఇళ్ళలోని సెప్టిక్ ట్యాంక్స్ క్లీన్ చేయించుటకు అయ్యే ఖర్చులో కార్పోరేషన్ **50%** సబ్సిడీ భరించుటకు తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీ సిహెచ్.బాబూరావు, 55వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

44/243- ప్రభుత్వ నిబంధనల ప్రకారం నగరపాలక సంస్థ బడ్జెట్ నందు దళితుల సంక్షేమానికి 15%, గిరిజనుల సంక్షేమానికి 7.5%, మహిళా సంక్షేమానికి 5% ఖర్చు చేయవలసి ఉన్నందున, 2006-07 సంవత్సరములో ఇప్పటికి వరకు యస్.సి., యస్.టి., మహిళా సంక్షేమానికి చేసిన ఖర్చు, ఇంకనూ చేయవలసిన ప్రతిపాదనలతో తదుపరి కౌన్సిల్ ముందు వివరమైన నివేదికను ఉంచవలసినదిగా ప్రతిపాదించడమైనది.

45/244- జి.ఓ. యం.యస్. నెం.26, తేది: 12-01-1971 ప్రకారం క్షౌర, రజక, మేదర, కుమ్మరి తదితర వృత్తిదారులకు ట్రేడ్ లైసెన్స్‌లు, వృత్తి పన్ను మినహాయింపు ఉన్నందున, సదరు జి.ఓ.ను ఖచ్చితంగా అమలు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీమతి కొప్పురపు శ్రీదేవి, 59వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

46/245- 59వ డివిజన్‌లో నిరుపేద ప్రజానీకం నివసిస్తున్నారు. అచ్చట ఎక్కువ మంది విద్యార్థులు నగరపాలక సంస్థకు చెందిన బి.వి. సుబ్బారెడ్డి హైస్కూలు నందు విద్యాభ్యాసము చేయుచున్నారు. స్కూలు నందు ప్రస్తుతము వున్న తరగతి గదులు సరిపోక పోవటం వలన విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర అసౌకర్యానికి గురి అవుచున్నారు. కావున విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు నిర్మించవలసి వున్నది. కావున బి.వి.సుబ్బారెడ్డి నగరపాలక సంస్థ హైస్కూలు నందు పై అంతస్తు నిర్మాణం చేసి తరగతి గదులు నిర్మించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

47/246- 59వ డివిజన్‌లోని యస్.యస్.సి. బోస్ నగర్ నందు 2735 డోర్ నెంబర్ వద్ద గల కార్పొరేషన్‌కి సంబంధించిన ఫెన్సింగ్ వేసిన స్థలానికి కాంపౌండ్ వాల్ కట్టించి పార్కుగా అభివృద్ధిపర్చవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

48/247- నగరములోని కార్పొరేషన్ ఆధ్వర్యములోని ఆరోగ్య కేంద్రాల అభివృద్ధి కొరకు స్థానిక ప్రజలతో ఆయా డివిజన్ కార్పొరేటర్ అధ్యక్షతన కమిటీ వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

49/248- నగరములోని ముఖ్యమైన వ్యాపార కూడళ్ళలో మహిళలకు టాయ్‌లెట్స్ సౌకర్యం లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. కావున టాయ్‌లెట్స్‌ను ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ గోగుల రమణారావు, 54వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

50/249- అజిత్‌సింగ్ నగర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి రెండు వైపుల పాదచారులు నడచు బాట పూర్తిగా పాడైపోయినది. అలాగే రోడ్డు మధ్యలో కూడా అక్కడక్కడా దెబ్బతిన్నది. అందువలన ఎక్కువగా ప్రమాదములు జరుగుటకు అవకాశమున్నది. ప్రతి రోజు నున్న, రాజీవ్ నగర్, ప్రకాష్ నగర్, శాంతి నగర్, అజిత్ సింగ్ నగర్, ప్రజలు విజయవాడ వచ్చి వెళ్ళుట జరుగును. ట్రాఫిక్ రద్దీగాను వారానికి ఒకసారి ప్రమాదములు కూడా జరుగుచున్నవి. ఈ బ్రిడ్జి రిపేరు చేయవలసిన అవసరమున్నదని ప్రముఖ దిన పత్రికలు అన్నియు ప్రచురించటం జరిగినది. కాని పట్టించుకున్న నాథుడు లేరు. కనుక ఈ ప్రతిపాదనను మన రాష్ట్ర రోడ్డు రవాణా శాఖామాత్యులు గార్కి జిల్లా కలెక్టరు గార్కి రోడ్లు భవనాల శాఖ వార్కి (విజయవాడ) తీర్మానము చేసి పంపవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి కొప్పురపు శ్రీదేవి, 59వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

51/250 - J.N.N.U.R.M. పథకంలో నగరంలోని స్లమ్ ప్రాంతాలను గుర్తించి చైల్డ్ కేర్ సెంటర్స్ ఏర్పాటు చేయవలసినదిగాను, సింగ్‌నగర్ తదితర ప్రాంతంలో ఎక్కువగా రోజువారీ పనిచేయువారు ఉన్నందున ఇక్కడ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ మునీర్ అహ్మద్, కో-ఆప్టెడ్ మెంబర్ గారి ప్రతిపాదనలు :-</u>

**52/251**- కార్పొరేషన్ ఏర్పడక ముందు నిర్మించుకున్న ఇళ్ళ స్థానంలో కొత్తగా ఇళ్ళు నిర్మించుకోవాలంటే లే-ఔట్ **10%** కట్టవలసిందిగా కోరుతున్నారు, లేని పక్షంలో ప్లాన్ ఇవ్వటం లేదు. దానిని రద్దుపరచవలసిందిగా ప్రతిపాదన.

**53/252** - నగరపాలక సంస్థకు జరుగుచున్న రజతోత్సవాల సాంస్కృతిక కార్యక్రమములో ఉర్దూ కళాకారుల సేవలు కూడా ఉపయోగించుకోవలసిందిగా నగరములో షుమారు రెండు లక్షల మంది ప్రజలు ఉర్దూ మాట్లాడేవారు ఉన్నప్పటికి జాతీయ బహు భాషా నాటకోత్సవాలలో ఉర్దూ భాషను కూడా చేర్చవలసినదిగా ప్రతిపాదన.

**54/253**- భవానీ ద్వీపాన్ని అభివృద్ధిపర్చవలసినదిగా అట్లాగే ఇతర పార్కులను ఆధునీకరించవలసినదిగా ప్రతిపాదన.

<u>శ్రీ కాశీనాథ్ దోనేపూడి, **23**వ మెంబర్ గారి ప్రతిపాదనలు :-</u>

**55/254** - కృష్ణా నది వరదల సందర్భముగా దెబ్బతిన్న రోడ్లు, డ్రైయిన్లు, తదితరాల మరమ్మత్తులను, మంచినీటి బోర్ల స్థానే కొత్త బోర్లను వేయించేందుకు తక్షణం తగు చర్యలు చేపట్టాల్సిందిగా ప్రతిపాదించడమైనది.

**56/255** - కృష్ణా నది వరదల సందర్భముగా నగరానికి వరద సహాయక గ్రాంటును తక్షణం అందజేయాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**57/256** - కృష్ణలంక రోటరీ ఇంటర్నేషనల్ వారి సహకారంతో, నిర్మితమవుతున్న స్మశాన వాటిక నిర్మాణ దశను పూర్తిచేసి వినియోగంలోకి తీసుకొచ్చేందుకు త్వరతగతిన చర్యలు చేపట్టాల్సిందిగా ప్రతిపాదించడమైనది.

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

అందరు వార్డు మెంబర్లకు మరియు ఎక్స్-అఫిషియో మెంబర్లకు.

నకలు:-స్థాయీ సంఘ ఛైర్‌పర్సన్ మరియు మేయరు గారికి,
,, కో-ఆప్టెడ్ మెంబర్లకు,
,, డిప్యూటీ మేయరు గారికి,
,, కమీషనరు గారికి మరియు అదనపు కమీషనరు (జనరల్) గారికి,
,, ఎగ్జామినర్ గారికి మరియు అందరు అధికారులకు,
,, అందరు సూపరింటెండెంటులకు,
,, నోటీసు బోర్డునకు.

<u>విజయవాడ నగరపాలక సంస్థ ''కౌన్సిల్'' వారి తీర్మానమునకు నకలు</u>

<u>తీర్మానము నెం.**221**</u> <u>తేది: **30-08-2006**</u>.

<u>అంశము</u> **:**

<u>శ్రీ పి.గౌతమ్ రెడ్డి, **44**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన</u> **:-**

మన నగరపాలక సంస్థలో పనిచేయుచున్న ఫుల్ టైం మరియు పార్ట్ టైం కంటింజెంట్ వర్కర్లకు జీతాలు పెంచుచూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించడమైనది.

<u>తీర్మానము</u> **:-** ప్రభుత్వ ఉత్తర్వులు అమలుపరచుటకు కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

(సం.) తాడి శకుంతల,
మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.

//నకలు//

విజయవాడ నగరపాలక సంస్థ ''కౌన్సిల్'' వారి తీర్మానమునకు నకలు

తీర్మానము నెం.203 తేది: 30-08-2006.

అంశము :
గౌరవ కార్పొరేటర్‌లు (15వ, 28వ, 30వ, 53వ మరియు ఇతర వార్డుల) వారి వారి డివిజన్‌లలో గల వీధులకు/రోడ్డులకు పేర్లు పెట్టుటకు ప్రతిపాదనలను కౌన్సిల్ ''ట్రాఫిక్ మరియు స్పోర్ట్సు స్పెషల్ కమిటీ'' వారి ముందుంచగా కమిటీ పరిశీలించి ప్రతిపాదనలు ఆమోదించుచూ తదుపరి చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించియున్నారు.

అయితే సదరు ప్రతిపాదనలలో పేర్లు పెట్టే వారి పూర్తి వివరములు గాని వారు ఆ ప్రాంతములలో చేసిన సేవలు, త్యాగములు మొదలగు వివరములను తెలిపియుండలేదు.

మరియు నగరాభివృద్ధి విషయములో ప్రైవేటు భాగస్వామ్యం అనే విషయము ఖరారు అయినందువలన, భాగస్వామ్యం మరియు భాగస్వామ్యమునకు అనువైన అంశములను మరియు కేటగిరీలను ప్రకటించడమైనది. కాలనీలలోని రోడ్ల నామకరణ విషయములో కూడా ఎవరైతే రోడ్డు వేయుటకు పూర్తి ఖర్చు భరించుదుతో ఆ రోడ్డుకు వారి పేరు పెట్టుటకు నిర్ణయించడమైనది.

పై దృష్ట్యా నగరములోని వీధులకు పేరు పెట్టు విషయములో పై మార్గదర్శకము (గైడ్ లైన్)ను ఖరారుచేసి భవిష్యత్తులో అనుసరించుటకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.
(ఆర్.సి.జి7-44095/2006).

తీర్మానము :- గౌ॥ కార్పొరేటర్స్ వారి వారి డివిజనులలో వీధులకు ప్రతిపాదించిన పేర్లను ''ట్రాఫిక్ మరియు స్పోర్ట్సు'' కమిటీలో ఆమోదం పొందిన వాటిని అమలుపరచుటకు నిర్ణయిస్తూ తీర్మానించడమైనది.

భవిష్యత్తులో వీధుల పేర్లను పెట్టుటకు మార్గ దర్శకములు (గైడ్‌లైన్స్) ఖరారు చేయుటకు ''ట్రాఫిక్ మరియు స్పోర్ట్స్'' కమిటీకి రిఫర్ చేయడమైనది.

సం./- తాడి శకుంతల,
మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.

//నకలు//

విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88(జె) ననుసరించి సప్లిమెంటరీ ఎజెండాలోని అదనపు అంశములు

శ్రీమతి కాజా సరోజ, 19వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

58/257- విజయవాడ నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగంలో డ్వాక్వా, సి.ఎం.ఇ.వై., కాంట్రాక్ట్ కార్మికులు పారిశుద్ధ్యం, మలేరియా పనులు నిర్వహించుచున్నారు. వారు వారి నివాస ప్రాంతాల నుండి ఇతర దూర ప్రాంత డివిజన్లకి వచ్చి విధులు నిర్వహించడం వలన వారి అతి తక్కువ వేతనంలో కూడా అధిక భాగం ప్రయాణం, తదితర ఖర్చులకి హెచ్చించడమేకాక అనేక రకాలుగా ఇబ్బందులకు గురిఅవుచున్నారు. ఈ విధంగా నగర వ్యాపితంగా కార్మికులు ఎదుర్కొనుచున్న సమస్యలను పరిశీలించి, వాటిని సాధ్యమైనంత వరకు పరిష్కరించుటకు తగు చర్యలు చేపట్టుటకు నగరపాలక సంస్థ అన్ని పక్షాల కార్పొరేటర్లతో ఒక అడ్‌హక్ కమిటీని ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీమతి పిల్లి లక్ష్మి తులసి, 45వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

59/258- నగరపాలక సంస్థలోని జిమ్‌లలో వ్యాయామ పరికరాలు చాలా తక్కువగా ఉండుట వలన సభ్యులు ప్రైవేట్ జిమ్‌లకు వెళ్ళుచున్నారు. దీని వలన కార్పొరేషన్ ఆదాయం తగ్గుతుంది. కావున జిమ్‌లలో పూర్తి స్థాయి పరికరాలు ఇవ్వవలసినదిగాను జిమ్ మరియు స్విమ్మింగ్ కోచ్‌లకు జీతాలు, స్వీపర్లుకు చెల్లించునటువంటి జీతాల కన్నా తక్కువగా ఉండుటవలన, ప్రస్తుత ధరల పెరుగుదల వలన కుటుంబ పోషణకు ఇబ్బందులు పడుచున్నారు. కనుక నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్స్ అధారిటీ (NIS), స్పోర్ట్స్ అధారిటీ ఆఫ్ ఇండియా వారిచే శిక్షణ పొందిన కోచ్‌లకు మరియు నాన్-ఎన్.ఐ.ఎస్. కోచ్‌లకు జీతాలు పెంచవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుచూ ప్రతిపాదించడమైనది.

శ్రీ మహదేవు అప్పాజీరావు, 38వ వార్డు; శ్రీ బుద్దా జగన్నాధం, 25వ వార్డు; శ్రీమతి శుకమంచి శైలజ, 34వ వార్డు; శ్రీమతి కోళ్ళ సుధారాణి, 32వ వార్డు; శ్రీ తాజ్‌నోత్ దాస్, 30వ వార్డు మరియు శ్రీ డి.వి.రమణబాబు, 31వ వార్డు మెంబర్ గార్లచే ప్రవేశపెట్టబడిన ప్రతిపాదన :-

60/259- విజయవాడ 1వ టౌన్‌లో ఇంద్రకీలాద్రి కొండ తూర్పు భాగము వైపు కొండ ప్రాంత పైభాగము నందలి ప్రజలు నీటి సరఫరా సరిగాలేకపోవుట వలన ఈ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురియగుచున్నారు. కావున ఈ ఏరియాలో వచ్చే 25, 38, 34, 32, 31, 30 (6 డివిజన్లు) డివిజన్లలో కొండ పైభాగములో (33, 37 డివిజన్లలో వేసిన విధముగా) 4 అంగుళాల పైప్ లైన్‌వేసి ఈ ప్రాంత ప్రజల నీటి ఇబ్బందులను వీలయినంత త్వరగా పరిష్కరించవలసినదిగా ప్రతిపాదించుచున్నాము.

శ్రీ బుద్దా జగన్నాధం, 25వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

61/260- 25వ డివిజన్ అమ్మ వారి గుడి మెట్ల మార్గము దగ్గర భక్తులు నిత్యం మెట్ల పూజ జరుపుతుంటారు. ఆ సందర్భముగా భక్తులు వాడుకొనుటకు నీళ్ళు అందుబాటులో లేక స్థానిక ఇళ్ళ దగ్గర నుండి తెచ్చుకొనుచున్నారు. కావున మెట్ల మార్గము మొదట ఒక కుళాయి ఏర్పాటు చేయుటకు ప్రతిపాదన.

శ్రీమతి కాజా సరోజ, 19వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

62/261- 19వ డివిజన్ సీతారాంపురం కడియాల వారి వీధి 1వ లైను, 2వ లైను వీధులలో వాటర్ మెయిన్ లైన్లు గత 25 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసినవి. అవి పూర్తిగా పాడై తరచూ రిపేర్లు వచ్చుచున్నవి. వాటర్ పొల్యూషన్ వచ్చుచున్నవి. కావున వెంటనే వాటర్ మెయిన్ లైను ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

63/262- 19వ డివిజన్ సీతారాంపురం, ఇజ్జాడ వారి వీధిలో సైడ్ డ్రెయిన్స్ పూర్తిగా పాడైనవి. మురుగునీరు రోడ్లపై ప్రవహించి స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కావున వెంటనే సైడ్ డ్రెయిన్స్ నిర్మించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీ మహాదేవు అప్పాజీరావు, 38వ వార్డు; శ్రీ అబ్దుల్ ఖాదర్, 27వ వార్డు మరియు
శ్రీ బుద్దా జగన్నాధం, 25వ వార్డు మెంబర్ గార్లచే ప్రవేశపెట్టబడిన ప్రతిపాదన :–

**64/263–** మన నగరపాలక సంస్థ అధికారులు ప్రస్తుతము బార్బర్ షాపులు, మేదర షాపులు, కుమ్మరి వారి షాపులు, లాండ్రీ షాపుల వారి వద్ద నుండి డి అండ్ ఓ లైసెన్స్ ఫీజులు వసూలు చేయుటకు డిమాండ్ చేయుచున్నారు. ఇటువంటి చిన్న చిన్న షాపుల నుండి డి అండ్ ఓ లైసెన్స్ ఫీజులు వసూలు చేయకుండా తగు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించుచున్నాము.

శ్రీ మహాదేవు అప్పాజీరావు, 38వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :–

**65/264–** వెహికిల్ డిపో వద్ద యస్.టి.పి. ప్లాంట్‌ను నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ బోయి సత్యబాబు, 37వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:–

**66/265–** విజయవాడ నగరంలో వున్న కొండ ప్రాంతములకు చెందిన ప్రజల యొక్క ఆరోగ్య రక్షణ కొరకు ప్రతి కొండ ప్రాంతపు డివిజన్ల నందు ప్రాథమిక వైద్య కేంద్రాలను ఏర్పాటు చేయవలసిందిగా ప్రతిపాదించడమైనది.

**67/266–** నగరంలో యిచ్చే వృద్దాప్య పింఛన్లు, వితంతు, వికలాంగుల పింఛన్‌ల పంపిణీకి సంబంధించిన జాబితాలను డివిజన్లు వారీగా, డోర్ నెంబర్ వారీగా ముద్రించి ఆయా డివిజన్ కార్పొరేటర్లకు అందించాలి. ప్రతి నెల పంపిణీచేసే రోజులు 10 రోజులు వరకు పెంచాలి. ఒక నెల తీసుకొనని వార్కి వచ్చే నెలలో పింఛన్లు పంపిణీ చేయాలని ఆ విధంగా తగిన చర్యలు చేపట్టాలని ప్రతిపాదించడమైనది.

శ్రీ చిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:–

**68/267–** అజిత్‌సింగ్ నగర్‌లోని ప్రధాన రోడ్లు అయిన అమెరికన్ హాస్పిటల్ రోడ్డు (50 అడుగుల వెడల్పు), ముక్కా మసీదు రోడ్డు (50 అడుగుల రోడ్డు) లలో కొంత భాగం యస్.వి. ల్యాంపులు ఉన్నందున మిగిలిన ట్యూబ్ లైట్లున్న స్థానంలో యస్.వి. ల్యాంపులు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**69/268–** నగరములోని వివిధ మార్కెట్లలోను, నగరంలోను ట్రేడ్ లైసెన్సు చెల్లిస్తున్న వ్యాపారుల వద్ద నుండి అదనంగా ఆశీళ్ళు వసూలు చేయరాదని ప్రతిపాదించడమైనది.

**70/269–** జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం. పథకంలో భాగంగా పేదలకు గృహ నిర్మాణం కల్పించుటకు లబ్దిదారులను గుర్తించుటకు తగు మార్గ దర్శక సూత్రాలను రూపొందించుటకు అన్ని పార్టీ ఫ్లోర్ లీడర్లతో అడ్‌హక్ కమిటీ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**71/270–** పాయకాపురం, ఊర్మిళా సుబ్బారావు నగర్‌లలోని ప్లాటుదారులకు పట్టాలిచ్చి గతంలో నిర్ణయించిన రేట్లపైనే రిజిస్ట్రేషన్ చేయుటకు 2007, సెప్టెంబరు వరకు అవకాశం కల్పించే విధంగా కాల పరిమితిని పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు (జి.ఓ) విడుదల చేయవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**72/271–** నగరంలోని హోల్‌సేల్ వ్యాపారస్తులందర్నీ నగరం వెలుపలకి తరలించాలని అధికారులు గైకొన్న నిర్ణయాలను తదుపరి కౌన్సిల్ ముందుంచవలసినదిగాను, కౌన్సిల్ అనుమతి లేకుండా అధికారులు ఏక పక్ష నిర్ణయాలు చేపట్టరాదని ప్రతిపాదించడమైనది.

శ్రీ పి.గౌతమ్ రెడ్డి, 44వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:–

**73/272–** మన నగరపాలక సంస్థ పరిధిలో క్షవర వృత్తిదారుల నుండి మరియు కుమ్మరి వారి నుండి ఏ రకమైన పన్నులు వసూలు చేయరాదని రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జి.ఓ. ప్రకారం పన్నులు వసూలు చేయరాదని కోరుచూ ప్రతిపాదించడమైనది.

<u>ది.29-08-2006 మంగళవారము ఉదయము గం.10.30ని॥లకు జరుగు</u>
<u>సాధారణ సర్వ సభ్య సమావేశములో కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు</u>

**74/273-** శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, **14**వ డివిజన్ కార్పొరేటర్ గారు ది.**20-10-2005** తేదీ గల ప్రతిపాదనలో **25,000** జనాభా గల రామలింగేశ్వర నగర్ ప్రాంతములో మధ్య, పేద తరగతి వాళ్లు ఎక్కువగా వున్నందున వారిలో అత్యధికులు మోటారు రంగమైన లారీ, ఆటో రంగంపైన ఆధారపడి జీవించేవారు ఉన్నారు. నిరక్షరాస్యులు ఎక్కువగా వుండుట వలన ఎయిడ్స్ పట్ల అవగాహన లేక HIV + VC కేసులు అనేకం బయల్పడినవి. అక్కడ ప్రాణాంతరకరమైన వ్యాధులు అరికట్టేందుకు **14**వ డివిజన్‌లో హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయవలసినదిగా కోరియున్నారు.

అందుపై కౌన్సిల్ వారి తీర్మానము నెం.**241** నందు ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది. దానిపై అధికారులు పరిశీలించి ఈ క్రింది రిపోర్టు యిచ్చియున్నారు.

దర్శిపేట మరియు పటమట ఏరియాలో ఆర్.సి.హెచ్. సెంటర్లు దగ్గరగా ఆసుపత్రులు కలవనియు అందుచే అదనముగా మరియొక హాస్పిటల్ నెలకొల్పవలసిన అవసరము లేదని భావించడమైనది. అవసరము లేదని భావించి సదరు విషయము కౌన్సిల్ వారి దృష్టికి తేవడమైనది. **(ఆర్.సి.ఎఫ్.1-45779/06).**

**75/274-** విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో పరిశుభ్రతను పెంచుటలో భాగముగా నగర ప్రజలను కూడా భాగములుగా చేసి, నగరాభివృద్ధికి సహకరించవలసినదిగా విజ్ఞప్తి చేయుచూ, నగరపాలక సంస్థ వారు చెత్తను సేకరించుటకు ది.**1-9-2006** నుండి రుసుము కుటుంబమునకు సాధారణ మరియు కాలనీ ఏరియాలు మురికివాడలు కాకుండా రూ.**10/-**లు చెల్లించవలసినదిగా ప్రజలకు విజ్ఞప్తి చేయబడినది.

గవర్నమెంటు ఆఫ్ ఆంధ్రప్రదేశ్, యమ్.ఏ., మరియు యు.డి. డిపార్టుమెంట్ మెమో నెం.**11949/**జె**2/2006-1** మరియు గౌ॥ సుప్రీం కోర్టు వారి యొక్క సూచనలు మరియు మునిసిపల్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్సు - **2000**లోని షెడ్యూల్ **2** ప్రకారము ప్రజల వద్ద గల వ్యర్థ పదార్థములను ఆర్గానిక్ మరియు యిన్-ఆర్గానిక్ అను రెండు రకములుగా విభజించి భాస్కెట్ కలెక్షన్ పద్ధతిపై చెత్తను సేకరించుటకు నిర్ణయించబడినది. మరియు నగర పరిధిలో పరిశుభ్రతను పెంపొందించుటలో భాగముగా ఈ విధానము నందు ప్రజలను కూడా భాగస్వాములను చేసి, ప్రజల నుండి రుసుము వసూలుచేసి, చెత్త సేకరణ చేయుటకు నిర్ణయించబడినది.

కావున, విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో పరిశుభ్రతను పెంచి, ప్రజలకు మంచి ఆరోగ్యకరమైన వాతావరణము కలిగించుటకుగాను, ప్రజల నుండి ఈ దిగువ తెలియపరచిన విధముగా రుసుము వసూలుచేసి, చెత్తను సేకరించు విధానము అమలుపరచుటకుగాను ఆఫీసు వారి సూచనను ఆమోదము కొరకు ఉంచడమైనది.

**1.** ప్రతి నివాస గృహమునకు మరియు రెసిడెన్షియల్ అపార్టుమెంట్స్ నందలి ప్రతి ఫ్లాటునకు భాస్కెట్ కలెక్షన్ చేయుటకు ఒక యింటికి నెలకు రూ.**10.00**ల చొప్పున. **(ఆర్.సి.ఎఫ్.2-27971/2005).**

**76/275-** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సర్క్యులరు మెమో నెం.**13332**ఎ/**343**/ఎఫ్.ఆర్.**1/2006**, తేది: **23-6-2006** నందు **2006-2007** సంవత్సరములో ఉద్యోగులు, టీచర్లు మరియు అధికారులు ఆర్జితపు సెలవును నగదుగా పొందుటకు సూచనలు చేసియున్నారు :

అవి :- **1)** సెప్టెంబరు మరియు అక్టోబరు - **2006** ... చివరి శ్రేణి ఉద్యోగులు
**2)** నవంబరు మరియు డిసెంబరు - **2006** ... ఎన్.జి.ఓ.లు మరియు టీచర్సు
**3)** జనవరి మరియు ఫిబ్రవరి - **2007** ... అధికారులు

సదరు మెమోను రికార్డు నిమిత్తము మరియు అమలుపరచుటకుగాను కౌన్సిల్ వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది. **(ఆర్.సి.సి1-47020/05).**

**77/276-** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు కొన్ని జి.ఓలను మరియు ఒన్ మ్యాన్ కమిటీ వారు చేసిన సిఫార్సులను ఈ క్రింది విధముగా పంపియున్నారు. :

1) జి.ఓ.యం.యస్. నెం.**197**, తేది: **6-7-2006** – అంగ వైకల్యముతో బాధపడుచున్న వారికి పెంచిన అలవెన్సు గురించి.

2) జి.ఓ.యం.యస్. నెం.**198**, తేది: **6-7-2006** – ప్రత్యేక అలవెన్సు టైపిస్టులకు మరియు స్టైనోగ్రాఫర్స్‌కు పెంపు.

3) జి.ఓ.(పి) నెం.**181**, తేది: **29-6-2006** – యింటి అద్దె అలవెన్సు పెంపు గురించి.

4) జి.ఓ. (పి) నెం.**180**, తేది: **29-6-2006** – ఒన్ మ్యాన్ కమిటీ వారు చేసిన రివైజ్డు పే స్కేలుస్.

5) సర్క్యులరు మెమో నెం.**10860**-ఎ/**342**/ఎ1/పి.సి.**1**/**2006**, తేది: **7-7-2006**- పే స్కేలుస్పై చేసిన సూచనలు వగైరా.

6) జి.ఓ.(పి) నెం.**201**, తేది: **10-7-2006** – ఆటోమేటిక్ అడ్వాన్సు యింక్రిమెంట్ స్కీము.

కావున పై తెల్పిన ప్రభుత్వ ఉత్తర్వులను రికార్డు చేయుటకు కౌన్సిల్ వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.సి**1-47020/05**).

**78/277-** గవర్నమెంట్ వారి ఉత్తర్వులు జి.ఓ.(పి) నెం.**250**, ఫైనాన్స్ (పెన్షన్-**1**) డిపార్టుమెంట్ ది.**4-10-2005** నందు సూచించినట్లు మట్టి ఖర్చులు రూ.**2,000/-**ల నుండి రూ.**5,000/-**లకు పెంచుతూ ది.**4-10-2005** తేదీ నుండి జారీ చేయబడిన గవర్నమెంట్ వారి ఉత్తర్వులను విజయవాడ నగరపాలక సంస్థలోని సర్వీసు పెన్షనర్లకు వర్తింపచేయుటకుగాను కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది. (ఆర్.సి.సి**11-16603/2006**).

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

**74/273-** శ్రీ దోనేపూడి శంకర్, 49వ డివిజన్ కార్పొరేటర్ ది.20-6-06వ తేదీన ప్రతిపాదనలో కార్పొరేషన్ ఆసుపత్రుల యందు పని విధానాన్ని మెరుగుపరచవలసినదిగాను, మరియు ప్రజలకు అందుబాటులో ఉండే విధముగా తగు చర్యలు తీసుకొనవలసినదిగాను కోరుతూ ప్రతిపాదించియున్నారు. దానిపై కౌన్సిల్ వారు తీర్మానము నెం.145, ది.31-7-2006న ప్రతిపాదన ఆమోదించియున్నారు. దానిపై అధికారులు కార్పోరేషన్‌లో పనిచేయుచున్న మెడికల్ ఆఫీసర్లకు పని విధానాన్ని మెరుగుపరచుచూ, ప్రజలకు అందుబాటులో వుండవలసినదిగా సూచించియున్నారని తెలియజేయడమైనది. (ఆర్.సి.ఎఫ్.1-46469/06).

**76/275-** శ్రీ దోనేపూడి కాశీనాథ్, 23వ డివిజన్ కార్పొరేటర్ గారు ది.15-11-05 తేదీలో ప్రసూతి వైద్యశాలల నిర్వహణ అస్తవ్యస్తంగా వుండి మహిళలకు యిబ్బందికరంగా వున్నది. గర్భిణీలకు ప్రాథమిక వైద్య సౌకర్యం మినహా పూర్తి స్థాయిలో వైద్య సౌకర్యం లభించని స్థితిలో నెలకొని వుంది. కావున సకల సౌకర్యములతో పూర్తి స్థాయి వైద్యం అందుబాటులో వుండే విధంగా తగు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించియున్నారు. దానిపై కౌన్సిల్ వారు తీర్మానము నెం.449లో ప్రతిపాదన ఆమోదించియున్నారు. పై ప్రతిపాదన అమలు చేయుటకు అధికారులు తగు చర్యలు తీసుకొనుచున్నారని తెలియజేయుచూ కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది. (ఆర్.సి.ఎఫ్.1-14665/2006).

**77/276-** శ్రీమతి కోనేరు రమాదేవి, 9వ డివిజన్ కార్పొరేటర్ గారు ది.15-11-05 తేదీతో గల వారి ప్రతిపాదనలో పటమట ప్రాంతములో వున్న 2,8,9,10,11,12 మరియు 13 డివిజన్లకు మహిళలకు హాస్పిటల్ లేక ఈ ప్రాంతము వారికి చాలా యిబ్బందిగా వున్నది. గర్భిణీ స్త్రీలకు పురుడు పోసుకోవాలి అంటే ప్రభుత్వ హాస్పిటల్ చాలా దూరముగా వుండుట వలన గర్భిణీ స్త్రీలు అనేక వ్యయ ప్రయాసలు పడవలసి వస్తున్నది. కావున 9వ డివిజన్‌లో మెటర్నిటీ హాస్పిటల్ కాన్పులకు గర్భిణీ స్త్రీలకు వైద్యం చేయడానికి లేడీ డాక్టర్‌ని వేయవలసినదిగా కోరియున్నారు. దానిపై కౌన్సిల్ వారు తీర్మానము నెం.455లో సర్కిల్-3 పటమట ఏరియాలో వున్నటువంటి మెటర్నిటీ హాస్పిటల్‌లో లేడీ డాక్టర్ మరియు తగు సిబ్బందిని నియమించుటకు కమీషనర్ గారు తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. అందుపై అధికారులు పరిశీలించి ఈ క్రింది రిపోర్టు యిచ్చియున్నారు.

పటమటలో మెటర్నిటీ సెంటర్ లేదు. అక్కడ ఆర్.సి.హెచ్. సెంటర్ మాత్రమే వున్నది. ఆర్.సి.హెచ్. సెంటర్ నందు డెలివరీస్ మరియు ఆపరేషన్స్ చేయుటకు ప్రావిజన్ లేదని తెలియజేయడమైనది మరియు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఎఫ్.1-45774/06).

**78/277-** కొత్తపేటలో షేక్ రాజా సాహెబ్ మెటర్నిటీ సెంటర్ చుట్టూ 5 డివిజన్ల పేద ప్రజానీకం వచ్చుచున్నారు. కానీ సదరు హాస్పిటల్ నందు వారికి వైద్యం పూర్తి స్థాయిలో అందించేందుకు అవసరమైన వైద్య పరికరాలు లేకపోవడం వలన పలు యిబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కావున సదరు హాస్పిటల్‌కు పూర్తి స్థాయిలో వినియోగం కొరకు అవసరమైన వైద్య పరికరాలు వెంటనే ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించియున్నారు. దానిపై కౌన్సిల్ వారు తీర్మానము నెం.714లో ప్రతిపాదన ఆమోదించటమైనది.

కొత్తపేటలో వున్న మెటర్నిటీ సెంటర్‌ను త్వరలో పెద్ద హాస్పిటల్‌గా తయారు చేయుటకు మరియు దానిలో కావలసిన పరికరములు సమకూర్చుకొనుటకు తగిన ఏర్పాట్లు చేయుచున్నారని తెలియజేయుచూ కౌన్సిల్ వారి ముందు ఉంచటమైనది. (ఆర్.సి.ఎఫ్.1-45776/2006).

విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చట్టములోని సెక్షన్-88 (కె) ననుసరించి కమీషనర్ గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశము లు

79/278

కేంద్ర ప్రభుత్వం వారి జవహర్ లాల్ నెహ్రూ అర్బన్ రెన్యూవల్ మిషన్ (JNNURM) పథకము ద్వారా ఆర్థిక సహకారము పొందుటకు గాను విజయవాడ సిటి డెవలప్‌మెంట్ ప్లాన్ (CDP) ను తయారు చేయడమైనది. సదరు ప్రాజెక్టుకు ప్రభుత్వము వారు, 30 శాతము నిధులను కార్పోరేషను భరించు విధముగా, మిగిలిన 70 శాతము నిధులలో, 20 శాతము నిధులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారి ఋణ సహాయము, 80 శాతము కేంద్ర ప్రభుత్వం గ్రాంటుగా నిర్ణయించిరి.

అందుపై కేంద్ర ప్రభుత్వం వారు 2005-2006 సంవత్సరమునకు నగరపాలక సంస్థకు రూ.92.04 కోట్లను మంచినీటి సరఫరా మరియు భూగర్భ మురుగు నీటి పథకములను చేపట్టుటకు మంజూరు చేసినారు. ఈ మొత్తములో మంచినీటి పథకమును రూ.35.48 కోట్లు మరియు భూగర్భ మురుగు నీటి ప్రాజెక్టుకు రూ.56.56 కోట్లను కేటాయించినారు. ఈ పథకములకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వములు మరియు నగరపాలక సంస్థ ఈ క్రింది తెలిపిన విధముగా నిధులను సమకూర్చవలసియున్నది.

| | | |
|---|---|---|
| **మంచినీటి సరఫరా పథకమునకు కేటాయింపు** | - | **రూ.35.48 కోట్లు** |
| నగరపాలక సంస్థ భరించు మొత్తం (30 శాతము) | - | రూ.10.644 కోట్లు |
| ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి ఋణ సహాయం (మిగిలిన 70 శాతములో 20 శాతము) | - | రూ.4.967 కోట్లు |
| కేంద్ర ప్రభుత్వం వారి గ్రాంట్ | - | రూ.19.868 కోట్లు |
| **భూగర్భ మురుగు నీటి పారుదల పథకమునకు కేటాయింపు** | - | **రూ.56.56 కోట్లు** |
| నగరపాలక సంస్థ భరించు మొత్తం (30 శాతము) | - | రూ.16.968 కోట్లు |
| ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఋణ సహాయం (మిగిలిన 70 శాతములో 20 శాతము) | - | రూ.7.918 కోట్లు |
| కేంద్ర ప్రభుత్వం వారి గ్రాంట్ | - | రూ.31.673 కోట్లు |

కేంద్ర ప్రభుత్వం వారు విడుదల చేయవలసిన గ్రాంటు రూ.51.541 కోట్లు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారి ఋణ సహాయం రూ.12.885 కోట్లు విడుదల చేయుటకు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వముల వారిని కోరుటకు కౌన్సిలు వారి ఆమోదం కోరుతూ కౌన్సిలు వారి ముందుంచడమైనది.

(Rc.No.10196/2006).

80/279-JNNURM గైడ్‌లైన్స్ ని అనుసరించి కేంద్రప్రభుత్వము వారు 2005-06 సంవత్సరమునకు విజయవాడ నగరపాలక సంస్థకు రూ.92.13 కోట్లు మంజూరు చేసియున్నారు. ఈ మొత్తముతో చేపట్టదలచిన పనులకు కౌన్సిలు వారు తీర్మానము నెం.64A, తేది.5-7-2006లో ఆమోదము తెలిపియున్నారు.

2006-2007 సంవత్సరమునకు ఈ క్రింద తెలిపిన పనులకు డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టులు తయారుచేసి స్టేట్ లెవల్ స్టీరింగ్ కమిటీ వారికి APUFIDC, Hyderabad వారి ద్వారా సమర్పించడమైనది.

| వ.నెం. | సెక్టారు | పనివివరము | అంచనా విలువ (రూ.కోట్లలో) |
|---|---|---|---|
| 1 | రోడ్లు | **తొలగించిన సత్యనారాయణపురం రైల్వే ట్రాక్‌ను 4 లైన్ల రోడ్డుగా మార్చుటకు.**<br>● 4 లైన్ల బి.టి.రోడ్డు వేయుట.<br>● గ్రీనరీతో సెంట్రల్ డివైడర్‌ను నిర్మించుట.<br>● సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు.<br>● మధురానగర్ దగ్గర రైవస్ కెనాల్ మీద 4 లైన్ల బ్రిడ్జి నిర్మించుట.<br>● సీతన్నపేట దగ్గర ఏలూరు కెనాల్ మీద 4 లైన్ల బ్రిడ్జి నిర్మించుట.<br>● రోడ్డు మార్కింగ్, కెర్బులు మరియు రోడ్డు ఫర్నిచర్ ఏర్పాటు చేయుట.<br>● గ్రీనరీ బెల్టు అభివృద్ధి చేయుట. | 14.40 |
| | | **వివేకానంద రోడ్డు, పంటకాలువ రోడ్డు మరియు కృష్ణవేణి రోడ్డులకు బి.టి. తో రోడ్డు వేయుట.**<br>● హాట్ మిక్స్‌తో బి.టి.రోడ్డు వేయుట.<br>● షోల్డర్స్‌ను అభివృద్ధి చేయుట.<br>● గ్రీనరీతో సెంట్రల్ డివైడర్‌ను నిర్మించుట.<br>● సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు.<br>● రోడ్డు మార్కింగ్, కెర్బులు మరియు రోడ్డు ఫర్నిచర్ ఏర్పాటు చేయుట.<br>● ఆటోనగర్ 100 అడుగుల రోడ్డు నుండి డొంక రోడ్డు వరకు పంటకాలువ రోడ్డును వెడల్పు చేయుట.<br>● గ్రీనరీ బెల్టు అభివృద్ధి చేయుట. | 3.54 |

| | | | |
|---|---|---|---|
| 2 | ఓపెన్ డ్రైనేజి | **సర్కిల్-1 ఏరియాలో ఓపెన్ డ్రైనేజి ఏర్పాటు చేయుట.**<br>● క్రాంబేరోడ్డులో NH-9 నుండి శివాలయం వీధి వరకు స్టార్మ్ వాటర్ డ్రైనేజి నిర్మించుట. - రూ.1,66,10,000.00<br>● శివాలయం వీధి నుండి బైపాస్ రోడ్డు వరకు స్టార్మ్ వాటర్ డ్రైనేజి నిర్మించుట. - రూ.68,50,000.00<br>● బైపాస్ రోడ్డు నుండి కబేళా రోడ్డు వరకు (ఏకలవ్య నగర్ మెయిన్ రోడ్డు) స్టార్మ్ వాటర్ డ్రైనేజి నిర్మించుట. - రూ.95,40,000.00<br>● ఊర్మిళా సుబ్బారావు నగర్ కల్వర్టు నుండి బుడమేరు వరకు అవుట్ ఫాల్ డ్రైను నిర్మించుట. - రూ.71,60,000.00<br>● మిల్క్ ప్రాజెక్టు దగ్గర రైల్వే యార్డు మీదుగా కె.ఎల్.రావు నగర్ నుండి బుడమేరు కల్వర్టు వరకు అవుట్ ఫాల్ డ్రైను నిర్మించుట. (రీచ్-1)<br>● మిల్క్ ప్రాజెక్టు దగ్గర రైల్వే యార్డు మీదుగా కె.ఎల్.రావు నగర్ నుండి బుడమేరు కల్వర్టు వరకు అవుట్ ఫాల్ డ్రైను నిర్మించుట. (రీచ్-2) - రూ.1,54,60,000.00 (రీచ్-1&2)<br>● టీచర్స్ కాలనీ ఆశ్రమం రోడ్డు నుండి NH-9 వరకు ఇరుప్రక్కలా అవుట్ ఫాల్ డ్రైను నిర్మించుట. - రూ.60,10,000.00<br>● HB కాలనీ కళ్యాణ మండపం రోడ్డు జంక్షన్ నుండి బైపాస్ రోడ్డు వరకు అవుట్ ఫాల్ డ్రైన్ను నిర్మించుట. - రూ.1,30,80,000.00<br>● HB కాలనీ కళ్యాణ మండపం రోడ్డు నుండి క్రాంబే రోడ్డు వరకు అవుట్ ఫాల్ డ్రైను నిర్మించుట. - రూ.93,50,000.00<br>➤ **సిమెంట్ కాంక్రీట్‌తో బాడీ వాల్సు మరియు PCC బెడ్ కాంక్రీటు వేయుట.** | 8.41 |
| | | **సర్కిల్-2 ఏరియాలో ఓపెన్ డ్రైనేజి ఏర్పాటు చేయుట.**<br>● సత్యనారాయణపురం రైల్వే ట్రాక్ రోడ్డుకు ఇరుప్రక్కలా అవుట్ ఫాల్ డ్రైను నిర్మించుట. - రూ.6,42,30,000.00<br>● బయోమెథనైజేషన్ ప్లాంటు నుండి బుడమేరు వరకు అవుట్ ఫాల్ డ్రైను నిర్మించుట. (తూర్పు రీచ్-1) - రూ.4,37,80,000.00<br>● బయోమెథనైజేషన్ ప్లాంటు నుండి బుడమేరు వరకు అవుట్ ఫాల్ డ్రైను నిర్మించుట. (పడమర రీచ్-2) - | 9.50 |

| | | | |
|---|---|---|---|
| | | రూ.60,30,000.00<br>● పైపుల రోడ్డు నుండి బుడమేరు వరకు అవుట్ ఫాల్ డ్రైను నిర్మించుట. - రూ.1,25,20,000.00<br>● రాజరాజేశ్వరి పేట బీరువాల కంపెని నుండి బుడమేరు వరకు అవుట్ ఫాల్ డ్రైను నిర్మించుట. - రూ.91,20,000.00<br>➢ **సిమెంట్ కాంక్రీట్‌తో బాడీ వాల్సు మరియు PCC బెడ్ కాంక్రీటు వేయుట.** | |
| | | **సర్కిల్-3 ఏరియాలో ఓపెన్ డ్రైనేజి ఏర్పాటు చేయుట.**<br>● పంటకాలువ రోడ్డు నుండి మహానాడు రోడ్డు వరకు అవుట్ ఫాల్ డ్రైను నిర్మించుట. - రూ.1,94,20,000.00<br>● మహానాడు రోడ్డు నుండి కరెన్సీ నగర్ 60 అడుగుల రోడ్డు వరకు అవుట్ ఫాల్ డ్రైను నిర్మించుట. - రూ.1,09,80,000.00<br>● కరెన్సీ నగర్ 60 అడుగుల రోడ్డు నుండి ప్రసాదంపాడు కల్వర్టు వరకు అవుట్ ఫాల్ డ్రైను నిర్మించుట. - రూ.1,34,80,000.00<br>● పైపుల రోడ్డు నుండి బుడమేరు వరకు అవుట్ ఫాల్ డ్రైను నిర్మించుట. - రూ.3,79,30,000.00<br>➢ **సిమెంట్ కాంక్రీట్‌తో బాడీ వాల్సు మరియు PCC బెడ్ కాంక్రీటు వేయుట.** | |
| | | **యం.జి.రోడ్డులో ఓపెన్ డ్రైనేజి ఏర్పాటు చేయుట.**<br>● యం.జి.రోడ్డులో బెంజిసర్కిల్ నుండి పోలీసు కంట్రోలు రూము వరకు సి.సి.అవుట్ ఫాల్ డ్రైను నిర్మించుట.<br>● సిమెంట్ కాంక్రీట్‌తో బాడీ వాల్సు మరియు PCC బెడ్ కాంక్రీటు వేయుట.<br>● కవర్ స్లాబ్స్ మరియు మ్యాన్ హోల్ కవర్స్ | 4.64 |
| 3 | సీవరేజి | **సింగ్ నగర్ S.T.P. ను రీప్లేస్ చేయుట.**<br>● అప్ ఫ్లో ఎనరోబిక్ స్లడ్జ్ బ్లాంకెట్ రియాక్టర్ (UASBR) టెక్నాలజీ బేస్డ్ ట్రీట్‌మెంట్ సౌకర్యము.<br>● స్క్రీన్ ఛాంబర్, గ్రిట్ చాంబర్, UASBR ఎరియేషన్ ట్యాంకు, స్లడ్జ్ డైజెస్టర్, స్లడ్జ్ డ్రైయింగ్ బెడ్స్ మొదలగునవి.<br>● బుడమేరులోకి ట్రీట్‌మెంట్ ఎఫ్లుయెన్ట్ పంపుట.<br>● ప్రాసెస్ తరువాత స్లడ్జ్‌ను మాన్యూర్‌గా ఉపయోగించుకొనుట.<br>● బయో గ్యాస్‌ను పవర్ జనరేషన్‌గా మార్చుకొనుట. | 16.00 |

| | | | |
|---|---|---|---|
| | | పోలీసు కాలనీ, రాణిగారితోట ఏరియాలలో సీవరేజి సౌకర్యము కల్పించుట మరియు యం.జి.రోడ్డులో సీవర్ లైన్లను రీప్లేస్ చేయుట.<br>● పోలీసు కాలనీ, రాణిగారితోట, బాలాజీ నగర్, భూపేష్ గుప్తా నగర్ ఏరియాలలో U.G.D. సౌకర్యము కల్పించుట.<br>● పోలీసు కాలనీలో పంపింగ్ స్టేషన్‌ను నిర్మించుట.<br>● పోలీసు కాలనీ పంపింగ్ స్టేషన్ నుండి రామలింగేశ్వర నగర్ STP వరకు 600యం.యం. డయా డక్టయిల్ ఐరన్ పైపులతో పంపింగ్ మెయిన్ వేయుట.<br>● నాన్ క్లాగ్ సబ్‌మెర్సిబుల్ పంపు సెట్స్‌ను ఏర్పాటు చేయుట.<br>● యం.జి.రోడ్డులో UGD పైపు లైన్లను మార్చుట.<br>● లబ్బీపేట, గిరిపురం మరియు మొగల్రాజపురం ఏరియాలలో UGD పైపు లైన్లను మార్చుట. | 9.00 |
| | | **మొత్తము** | **73.67** |

ది.12-07-2006న జరిగిన స్టేట్ లెవల్ స్టీరింగ్ కమిటీ మీటింగ్ నందు పైన పేర్కొనబడిన పనుల యొక్క DPR లు ఆమోదించి, కేంద్ర ప్రభుత్వం వారికి ఆమోదం కొరకు పంపుట జరిగినది.

స్టేట్ లెవల్ స్టీరింగ్ కమిటీ వారు JNNURM క్రింద ఆమోదించిన పనులను కౌన్సిల్ వారి సమాచారము కొరకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది. (ఫైల్ నెం.10196/2006).

81|2 SC

- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో వ్యాపారములు కొనసాగించుచున్న వారి నుండి డి. అండ్ ఓ ట్రేడ్ లైసెన్సు రుసుములు వసూలు చేయబడుచున్నవి. ఈ దిగువ ఉదహరించిన వ్యాపార సంస్థలు నిర్వహించుచున్న వారి నుండి సదరు ట్రేడులకు ఎదురుగా చూపబడిన రేట్ల ప్రకారము ది.1-4-2006 నుండి లైసెన్సు రుసుములు వసూలు చేయుటకు కార్పొరేషన్ వారి అనుమతిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

| [illegible] | వ్యాపార వివరము | డి. అండ్ ఓ ట్రేడ్ లైసెన్సు రుసుము |
|---|---|---|
| | బోరులు, రిగ్గులు, డ్రిల్లింగ్ యూనిట్ | రూ.1,550 |
| | రెగ్జిన్ క్లాత్ అమ్మకము | రూ. 660 |
| | కుర్చీలు, టేబుల్స్, వంట సామానులు అద్దెకు యిచ్చుట | రూ. 850 |
| | పండ్ల రసముల అమ్మకము | రూ.1,550 |
| | ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ పౌడరు అమ్మకము హోల్‌సేల్ | రూ.1,080 |
| | ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ పౌడరు అమ్మకము రిటైల్ | రూ. 840 |
| | స్క్రీన్ ప్రింటింగ్ | రూ. 350 |
| | రెడిమేడ్ గార్మెంట్స్ తయారు చేయుట | రూ. 840 |
| | డ్రై ఫ్రూట్స్ అమ్మకము- చెర్రీలు, కిస్‌మిస్‌లు మరియు యితరములు | రూ. 840 |
| | సెల్ ఫోన్‌ల అమ్మకము | రూ.1,550 |

| క్రమ సంఖ్య | వ్యాపార వివరము | డి. అండ్ ఓ ట్రేడ్ లైసెన్సు రుసుము |
|---|---|---|
| 11. | సెల్ ఫోన్‌ల సర్వీసు | రూ. 420 |
| 12. | డార్మెటరీ | రెంటల్ వాల్యూ :<br>రూ.1001 నుండి 2000 వరకు రూ.3,240<br>రూ.2001 నుండి 3000 వరకు రూ.4,310<br>రూ.3001 నుండి 4000 వరకు రూ.5,470<br>రూ.4001 నుండి 5000 వరకు రూ.10,760<br>రూ.5001 నుండి 6000 వరకు రూ.12,920<br>రూ.6001 నుండి 8000 వరకు రూ.15,070<br>రూ.8001 నుండి 10,000 వరకు రూ.17,210<br>రూ.10,001 నుండి 12,000 వరకు రూ.22,930<br>రూ.12,001 పై నుండి రూ.43,020 |
| 13. | కర్రీ పాయింట్లు | రూ.2,250 |
| 14. | సూపరు మార్కెట్ | రూ.2,180 |
| 15. | బ్యూటీ పార్లర్లు | రూ.1,550 |

(ఆర్.సి.ఎఫ్.3-47091/2006).

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

ది.29-08-2006 మంగళవారము ఉదయము గం.10.30 నిIIలకు జరిగిన
విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశపు ప్రొసీడింగ్స్

సభకు మేయరు శ్రీమతి తాడి శకుంతల గారు అధ్యక్షత వహించిరి.

<u>సంతాప తీర్మానము</u> :-

స్వాతంత్ర్య సమరయోధులుగా, సంఘ సంస్కర్తలుగా, అస్పృశ్యతా నిర్మూలకులుగా, సెక్యులర్ వ్యవస్థ నిర్మాణానికి కృషి చేసిన వక్తలుగా చరిత్రలో శాశ్వత స్థానం పొందిన 'సరస్వతీ గోరా' గారు ది.19-8-2006న అనారోగ్యముతో మృతి చెందినారు. వారి మృతిపట్ల ఈ కౌన్సిల్ వారు తీవ్ర దిగ్భ్రాంతి చెందుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేయడమైనది.

1/200 - ధృవపరచడమైనది.

2/201 - ప్రశ్నలు - జవాబులు

సభ్యుల ఆమోదముతో ఈ క్రింది అంశమును 3వ అంశముగా చర్చించడమైనది.

75/274 - బాస్కెట్ కలెక్షన్ ద్వారా చెత్తను సేకరించుటకు నెల ఒక్కింటికి రూ.10/-లు చొప్పున వసూలు చేయుటకు నిరాకరించుచూ మెరుగైనటువంటి శానిటేషన్ పద్ధతులు చేపట్టవలసినదిగా ఆఫీసు వారిని కోరుతూ తీర్మానించడమైనది.

3/202 - ఆఫీసు సూచన ఆమోదించడమైనది.

4/203 - గాII కార్పొరేటర్స్ వారి వారి డివిజనులలో వీధులకు ప్రతిపాదించిన పేర్లను ''ట్రాఫిక్ మరియు స్పోర్ట్సు'' కమిటీలో ఆమోదం పొందిన వాటిని అమలుపరచుటకు నిర్ణయిస్తూ తీర్మానించడమైనది.
భవిష్యత్తులో వీధుల పేర్లను పెట్టుటకు మార్గ దర్శకములు (గైడ్‌లైన్స్) ఖరారు చేయుటకు ''ట్రాఫిక్ మరియు స్పోర్ట్స్'' కమిటీకి రిఫర్ చేయడమైనది.

5/204 - ప్రతిపాదన ఆమోదించడమైనది.
పై తీర్మానము నందు శ్రీ సిహెచ్.బాబూరావు, 55వ వార్డు కార్పొరేటర్ గారు ఈ క్రింది సవరణ తీర్మానమును ప్రవేశపెట్టగా, శ్రీమతి సిహెచ్.సుభాషిణి, 36వ వార్డు కార్పొరేటర్ గారు బలపర్చినారు.

1) <u>సవరణ తీర్మానము:</u> ''ప్రతిపాదనను తిరస్కరిస్తూ అవసరమైన డంపర్ ప్లేసర్లను, డంపర్ బిన్స్‌ను ప్రభుత్వ గ్రాంట్ల నుండి లేదా నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి కొనుగోలు చేసి, నగరపాలక సంస్థయే నిర్వహించాలని నిర్ణయించడమైనది.''

పై సవరణ తీర్మానముపై వాయిస్ ఓటింగ్ పెట్టగా 53 మంది సభ్యులకుగాను, అనుకూలముగా 15 మంది సభ్యులు మాత్రమే ఓటు చేసినారు. కావున పై సవరణ తీర్మానము వీగిపోయినదని సభాధ్యక్షుల వారు ప్రకటించినారు.

పై తీర్మానము నందు శ్రీ పి.గౌతమ్ రెడ్డి, 44వ వార్డు మెంబర్ గారు ఈ క్రింది సవరణ తీర్మానమును ప్రవేశపెట్టగా, శ్రీ డి.వి.రమణ బాబు, 31వ వార్డు మెంబర్ గారు బలపర్చినారు.

2) <u>సవరణ తీర్మానము:</u>- ''నగరపాలక సంస్థ ద్వారానే డంపర్ క్లోజర్, ప్లేసర్ వాహనములను కొనుగోలుచేసి, నిర్వహణ బాధ్యతను వెహికిల్ డిపో అధికారులే చేపట్టాలని కోరుతూ తీర్మానించడమైనది.''

పై సవరణ తీర్మానముపై వాయిస్ ఓటింగ్ పెట్టగా 53 మంది సభ్యులకుగాను, అనుకూలముగా 15 మంది సభ్యులు మాత్రమే ఓటు చేసినారు. కావున పై సవరణ తీర్మానము వీగిపోయినదని సభాధ్యక్షుల వారు ప్రకటించినారు.

పై రెండు సవరణ తీర్మానములు వీగిపోయినవనియూ, ప్రతిపాదిత తీర్మానము ఆమోదించబడినదనియూ సభాధ్యక్షుల వారు ప్రకటించినారు.

**6/205** – ప్రతిపాదన ఆమోదించడమైనది.
పై అంశము నందు సి.పి.ఐ. మరియు సి.పి.ఐ(యం.) సభ్యులు వాకౌట్ చేసినారు.

**7/206** – **53**వ డివిజన్‌లో ఆర్.సి.హెచ్. సెంటర్ వున్నందువలన మరియొక ప్రాధమిక కేంద్రం అవసరం లేదని తీర్మానించడమైనది.

**8/207** – ఆఫీసు సూచన ఆమోదించడమైనది.
**9/208** – రికార్డు చేయడమైనది.

**10/209** – ఆఫీసు సూచన ఆమోదించుచూ, సులభ కాంప్లెక్స్ నందు మెరుగైన సౌకర్యాలు కల్పించి ప్రజలకు, వ్యాపారస్థులకు ఎటువంటి అంటు వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

**11/210** – ఆఫీసు సూచన ఆమోదించడమైనది.

**12/211** – సదరు ముస్లింల స్మశానవాటిక ప్రహరీ గోడ పున: నిర్మాణమునకు అగు మొత్తమును స్థానిక ఎం.ఎల్.ఏ. గారి (గ్రాంటు) నుండి **50%** నిధులు సేకరించి సదరు పనిని పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

**13/212**– ''యాంటి రాబిస్ వ్యాక్సిన్'' పేద వారికి అందుబాటులో వుండే విధముగా పాయకాపురం, కృష్ణలంక ప్రాంతాలలో గల హాస్పిటల్‌లో కూడా అందుబాటులో వుండే విధముగా కమీషనర్ గారు తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

**14/213** – రికార్డు చేయడమైనది.

**15/214** – ప్రతిపాదన ఆమోదించడమైనది.
**16/215** – ప్రతిపాదన ఆమోదించడమైనది.
**17/216** – ప్రతిపాదన ఆమోదించడమైనది.
**18/217** – ప్రతిపాదన ఆమోదించడమైనది.

**19/218** – గతంలో యు.సి.డి. ప్రాజెక్టు ఆఫీసర్‌పై వచ్చిన ఆరోపణలపై విచారణాధికారిని నియమించటం జరిగినది. ఆ యొక్క విచారణాధికారి నివేదిక ప్రకారం తగు చర్యలు తీసుకోవలసినదిగా కమీషనర్ గార్ని కోరుతూ తీర్మానించడమైనది.
పై అంశమునకు ఎజెండాలోని శ్రీ దోనేపూడి శంకర్ గారి ప్రతిపాదన యందు 'రీకాల్' అనే పదమునకు బదులు 'సరండర్' అని మార్పు చేర్చవలసినదిగా శ్రీ దోనేపూడి శంకర్ గారు సవరణ చేయవలసినదిగా కోరియున్నారు.

పై తీర్మానము నందు శ్రీ దోనేపూడి శంకర్, **49**వ వార్డు మెంబర్ గారు ఈ క్రింది సవరణ తీర్మానమును ప్రవేశపెట్టగా, శ్రీ సిహెచ్.బాబూరావు, **55**వ వార్డు మెంబర్ మరియు శ్రీ ఎరుబోతు రమణా రావు, **52**వ వార్డు మెంబర్ గార్లు బలపర్చినారు.

<u>సవరణ తీర్మానము</u>:– పలు ఆరోపణలు ఎదుర్కొంటున్న యు.సి.డి. పి.ఓను మాతృ సంస్థకు సరండర్ చేయాలని కోరుతూ తీర్మానించడమైనది.

పై సవరణ తీర్మానముపై వాయిస్ ఓటింగ్ పెట్టగా 51 మంది సభ్యులకుగాను, అనుకూలముగా 26 మంది సభ్యులు ఓటు చేసినారు. కావున పై సవరణ తీర్మానము ఆమోదించబడినదనియూ, ప్రతిపాదిత తీర్మానము వీగిపోయినదని సభాధ్యక్షుల వారు ప్రకటించినారు.

సభాధ్యక్షుల వారైన గౌ॥ మేయరు గారు సభను మెజారిటీ సభ్యుల ఆమోదముతో ది.30-08-06 బుధవారము ఉదయం గం.10.30 ని॥ల కు వాయిదా వేసినట్లుగా ప్రకటించినారు.

★★★

**ది.29-08-2006 మంగళవారము ఉదయము గం.10.30 ని॥లకు జరిగిన సాధారణ సర్వ సభ్య సమావేశము వాయిదా అనంతరము, ది.30-08-2006 బుధవారము ఉదయము గం.10.30 ని॥లకు జరిగిన విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశపు ప్రొసీడింగ్స్**

...

ఈ క్రింది సభ్యులు మినహా మిగిలిన సభ్యులందరూ ది.30-08-06న జరిగిన సమావేశమునకు హాజరైనారు :
శ్రీ వెంకట సత్యనారాయణ, శ్రీ కలపాల అంబేద్కర్, శ్రీమతి అన్నే ప్రసన్న, శ్రీమతి కోనేరు రమాదేవి, శ్రీ దోనేపూడి కాశీనాథ్, శ్రీ బుద్దా జగన్నాధం, శ్రీమతి కోళ్ళ సుధారాణి, శ్రీమతి మల్లికా బేగం, శ్రీమతి తాడికొండ దుర్గా వెంకట నాగలక్ష్మి, 4గురు ఎక్స్-అఫిషియో సభ్యులు మరియు కో-ఆప్టెడ్ సభ్యులు: శ్రీ సంపర రామ్మోహన రావు, శ్రీ కోరాడ విజయ కుమార్ మరియు శ్రీమతి చలపాటి లలితాదేవి.

సభకు మేయరు శ్రీమతి తాడి శకుంతల గారు అధ్యక్షత వహించిరి.

**20/219** – ఈ అంశము నగరపాలక సంస్థ పరిధిలోనిది కాదు. కావున, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సదరు అంశమును నివేదించవలసినదిగా తీర్మానించడమైనది.

**21/220** – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**22/221** – ప్రభుత్వ ఉత్తర్వులు అమలుపరచుటకు కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

**23/222** – JNNURM పథకం ద్వారా సదరు పనిని పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.
**24/223** – JNNURM పథకం ద్వారా సదరు పనిని పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

**25/224** – ప్రతిపాదికురాలు సదరు ప్రతిపాదనను ఉపసంహరించుకొనడమైనది (విత్‌డ్రా).

**26/225** – నగర పరిధిలో పచ్చదనం, పరిశుభ్రతకు రైల్వే అధికారులు తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.
**27/226** – వార్డు బడ్జెట్ నుండి సదరు పనిని పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

**28/227** – ప్రతిపాదన ఆమోదించడమైనది.
**29/228** – ప్రతిపాదన ఆమోదించడమైనది.
**30/229** – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.
**31/230** – ప్రతిపాదన ఆమోదించడమైనది.

**32/231** – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.
పై అంశము నందు టి.డి.పి., సి.పి.ఐ.(యం.) సభ్యులు సభ నుండి వాకౌట్ చేసినారు.

సి.పి.ఐ. సభ్యులు తమ నిరసనను తెలియజేసినారు.

**33/232** – పై నోటిఫికేషన్ యొక్క పూర్తి వివరములతో తదుపరి సమావేశమునందుంచవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది.

పై తీర్మానము నందు శ్రీ సిహెచ్.బాబూరావు, **55**వ వార్డు మెంబర్ గారు ఈ క్రింది సవరణ తీర్మానమును ప్రవేశపెట్టగా, శ్రీ ఎరుబోతు రమణా రావు, **52**వ వార్డు మెంబర్ గారు బలపర్చినారు.

సవరణ తీర్మానము:– ప్రతిపాదనను ఆమోదించడమైనది.

పై సవరణ తీర్మానముపై వాయిస్ ఓటింగ్ పెట్టగా **43** మంది సభ్యులకుగాను, అనుకూలముగా **15** మంది సభ్యులు మాత్రమే ఓటు చేసినారు.

కావున పై సవరణ తీర్మానము వీగిపోయినదని సభాధ్యక్షుల వారు ప్రకటించినారు.

**34/233** – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

పై తీర్మానము నందు శ్రీ సిహెచ్.బాబూరావు, **55**వ వార్డు మెంబర్ గారు ఈ క్రింది సవరణ తీర్మానమును ప్రవేశపెట్టగా, శ్రీమతి సిహెచ్.సుభాషిణి, **36**వ వార్డు మెంబర్ మరియు శ్రీ గోగుల రమణా రావు, **54**వ వార్డు మెంబర్ గార్లు బలపర్చినారు.

సవరణ తీర్మానము:– ''ప్రతిపాదనను ఆమోదించడమైనది.''

పై సవరణ తీర్మానముపై వాయిస్ ఓటింగ్ పెట్టగా **41** మంది సభ్యులకుగాను, అనుకూలముగా **14** మంది సభ్యులు మాత్రమే ఓటు చేసినారు.

కావున పై సవరణ తీర్మానము వీగిపోయినదని సభాధ్యక్షుల వారు ప్రకటించినారు.

**35/234** – ప్రభుత్వ నిబంధనలకు అనుగుణముగా విజయవాడ నగరపాలక సంస్థ స్థలాలలో నివశిస్తున్న వారికి పట్టాలు మంజూరు చేయుటకు అవకాశమున్న నివాశితుల జాబితాను రూపొందించి సభ ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

**36/235** – వాయిదా వేయడమైనది.

**37/236** – ప్రతిపాదన ఆమోదించడమైనది.
**38/237** – ప్రతిపాదన ఆమోదించడమైనది.
**39/238** – ప్రతిపాదన ఆమోదించడమైనది.
**40/239** – ప్రతిపాదన ఆమోదించడమైనది.

**41/240** – JNNURM పథకం ద్వారా సదరు పనిని పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

**42/241** – ప్రతిపాదన తిరస్కరించడమైనది.

**43/242** – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**44/243** – ప్రతిపాదన ఆమోదించడమైనది.
**45/244** – ప్రతిపాదన ఆమోదించడమైనది.
**46/245** – ప్రతిపాదన ఆమోదించడమైనది.
**47/246** – ప్రతిపాదన ఆమోదించడమైనది.
**48/247** – ప్రతిపాదన ఆమోదించడమైనది.
**49/248** – ప్రతిపాదన ఆమోదించడమైనది.
**50/249** – ప్రతిపాదన ఆమోదించడమైనది.

**51/250 –** ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.
**52/251 –** ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**53/252 –** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**54/253 –** నగరపాలక సంస్థకు చెందిన మొత్తం పార్కులను ఆధునీకరించవలసినదిగా తీర్మానించడమైనది.

**55/254 –** ప్రతిపాదన ఆమోదించడమైనది.
**56/255 –** ప్రతిపాదన ఆమోదించడమైనది.
**57/256 –** ప్రతిపాదన ఆమోదించడమైనది.
**58/257 –** గతంలో ఈ అంశముపై తీర్మానము చేయడం జరిగినది, కావున ''అడ్‌హక్ కమిటీ'' నియమించవలసిన అవసరం లేదని భావించుచూ తీర్మానించడమైనది.

**59/258 –** ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**60/259 –** ప్రతిపాదన ఆమోదించడమైనది.
**61/260 –** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**62/261 –** JNNURM పథకం ద్వారా సదరు పనిని పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

**63/262 –** ప్రతిపాదన ఆమోదించడమైనది.
**64/263 –** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**65/264 –** ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.
**66/265 –** ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**67/266 –** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**68/267 –** లైటింగ్, పార్కుల ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయడమైనది.

**69/268 –** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**70/269 –** ''అడ్‌హక్ కమిటీ'' అవసరం లేదని తీర్మానించడమైనది.
**71/270 –** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**72/271 –** ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**73/272 –** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**74/273 –** ఆఫీసు సూచన ఆమోదించడమైనది.

**76/275 –** రికార్డు చేయడమైనది మరియు అమలుపరుచుటకు నిర్ణయిస్తూ తీర్మానించడమైనది.
**77/276 –** రికార్డు చేయడమైనది మరియు అమలుపరుచుటకు నిర్ణయిస్తూ తీర్మానించడమైనది.
**78/277 –** రికార్డు చేయడమైనది మరియు అమలుపరుచుటకు నిర్ణయిస్తూ తీర్మానించడమైనది.

**79/278 –** ఆఫీసు సూచన ఆమోదించడమైనది.
**80/279 –** ఆఫీసు సూచన ఆమోదించడమైనది.

**81/280** – వాయిదా వేయడమైనది.

సభాధ్యక్షుల వారు రాత్రి గం.**7.20**ని॥లకు సభ ముగిసినట్లు ప్రకటించినారు.

(సం.) ఇ.అశోక్ మౌర్య,
సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

(సం.) తాడి శకుంతల,
మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.

//నకలు//

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.